జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php


సంపుటి 7 సంచిక 86 | హైదరాబాద్, జూన్ 10 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523


# దివ్యాంగులకు రూ.4,116 పింఛన్

- కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పు చేసి 49శాతం వాటా కింద కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్
- సింగరేణికి లాభాలు గతంలో రూ.300-400 కోట్లు ఉంటే రూ.2,184 కోట్ల పెంచుకున్నాం
- ఈసారి సింగరేణి కార్మికులకు బోనస్ గా రూ.700 కోట్లు
- తెలంగాణ వచ్చినంక 19,463 ఉద్యోగాలు కల్పించాం
- మొత్తం 1,556 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చాం
- భూ యాజమాని కే రికార్డు మార్చే అధికారం ఇచ్చాం , ధరణి పోతే దళారీల రాజ్యమే..
- మంచిర్యాల భారాస ప్రగతి నివేదిక బహిరంగ సభలో సియం కేసీఆర్.




మంచిర్యాల బ్యూరో, జూన్ 09, ప్రజాపాలన: రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పింఛన్‌ను మరో వెయ్యి పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. వచ్చే నెల నుంచి రూ.4,116 పింఛను చెల్లిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏం జరగాలని కోరుకున్నామో వాటిని ఒక్కొక్కటిగా సాధించుకుంటున్నామని తెలిపారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారాస ప్రగతి నివేదిక బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడారు. ప్రత్యేక జిల్లా కోసం గతంలో జిల్లా వాసులు ఎన్నో ధర్నాలు చేశారని. అలాంటిది ఇప్పుడు జిల్లా కేంద్రాల్లో పని కోసం దూరం వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు.

**కాంగ్రెస్ సింగరేణిని సర్వనాశనం చేసింది**

“సంక్షేమంలో, వ్యవసాయంలో బాగున్నాం. సింగరేణిది 134 ఏళ్ల చరిత్ర. ఇది మన సొంత ఆస్తి. వేలాది మందికి అన్నం పెట్టిన సంస్థ. కాంగ్రెస్ సింగరేణిని సర్వనాశనం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తీసుకొచ్చింది. మన సొంత కంపెనీని అప్పులు చెల్లించక 49శాతం వాటా కింద కేంద్రానికి కట్టబెట్టిందని విమర్శించారు. 2014లో భారాస రాకముందు కార్మికులకు బోనస్ 18శాతమే. అంటే.. రూ.50–60 కోట్లు మాత్ర మే నని ,. తెలంగాణ వచ్చాక సింగ రేణి నడక, స్టైల్ మారిందని అన్నా రు. కేవలం రూ. 11వేల కోట్లు మాత్రమే సింగరేణి టర్నోవర్ ఉండేదని ఇప్పుడు రూ.33వేల కోట్లకు పెంచుకున్నాం అన్నారు. (మిగతా 2లో..)

## ఇంకా గుర్తించని 82 మృతదేహాలు..

### పొరుగు రాష్ట్రాల సహాయం కోరిన ఒడిశా

భువనేశ్వర్: ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో గత శుక్రవారం మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో చనిపోయిన 82 మంది వ్యక్తుల మృతదేహాలను ఇంకా గుర్తించలేదు. ఎయిమ్స్ భువనేశ్వర్‌లో వీటిని భద్రపరిచారు. అయితే ఈ మృతదేహాల గుర్తింపు కోసం పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్ రాష్ట్రాల సహాయాన్ని ఒడిశా ప్రభుత్వం కోరింది. ఆయా రాష్ట్రాల అధికారులతో గురువారం చర్చలు జరిపింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద మృతుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు అందజేసేందుకు సహకరించాలని పేర్కొంది.కాగా, రైలు ప్రమాద మృతులను గుర్తించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విజయ్ అమృత కులంగే తెలిపారు. అలాగే మృతదేహాలను గుర్తించేందుకు వచ్చే బాధిత కుటుంబాలకు ఆహారం, వసతి వంటి ఏర్పాట్లు కూడా చేసినట్లు చెప్పారు. ఎయిమ్స్ భువనేశ్వర్‌లో ఉంచిన 162లో 80 మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అప్పగించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఇంకా 82 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు.

# ఇదేనా....! అభివృద్ధి..?

## చారాణ కోడి కి బారాణ మసాలా..!

**అభివృద్ధి పేరుతో మున్సిపల్ నిధులు దుర్వినియోగం**

**సుందరీ కరణ పేరుతో రోడ్లు అస్తవ్యస్తం , దుమ్మెత్తి పోస్తున్న బైపాస్ రోడ్డు**

**సింగరేణి లో కొత్త బావులు లేవు , యువతకు ఉద్యోగాలు లేవు, బొందల గడ్డ గా సింగరేణి ప్రాంతం**

**ప్రశ్నిస్తే బెదిరింపులు అరెస్టులు, విపక్షాల ను జైల్లో పెట్టి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటారా..?**

**ముఖ్యమంత్రి కేసీఆర్ పై మండిపడిన మంచిర్యాల ప్రజలు**

**సియం వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**



మంచిర్యాల బ్యూరో, జూన్ 09, ప్రజాపాలన: హామీలు ఇవ్వడం కాదు ఇచ్చిన హామీలను పూర్తి చేయండి.అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్థానిక విపక్ష నేతలు సూటిగా ప్రశ్నించారు. మళ్ళీ ఏమాయమాటలు చెప్పడానికి వస్తున్నారంటూ , ఇచ్చిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి గో.. బ్యాక్ అంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. చారాణ కోడి కి బారాణ మసాలా నూరినట్టు అభివృద్ధి పేరుతో మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మంచిర్యాల క వన్నె వచ్చేలా చేపట్టిన ప్రధాన రోడ్డు విస్తరణ పనులు నత్తకు నడక నేర్పేలా సాగుతున్నాయి. రెండేళ్ల క్రితం ప్రారం భమైన బైపాస్ రోడ్డు నేటికీ అసంపూర్తిగా ఉన్నాయి. నిలిచిన రోడ్డు పనులతో నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రోడ్డుపై భారీ వాహనాలు వెళ్తున్న సమయంలో విపరీతంగా దుమ్ము లేస్తుండ టంతో జనాలు బేజారవుతున్నారు. దిని పై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సింగరేణి ప్రజల కు ఇచ్చిన హామీల ప్రకారం సింగరేణిలో కొత్త బావులు లేవని, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రాకపోగా సింగరేణి ప్రాంతం బొందల గడ్డ గా మారిపోతుందని కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదీ లా ఉంటే హామీ లపై ప్రశ్నిస్తే బెదిరింపులు అరెస్టులు, విపక్షాల ను జైల్లో పెట్టి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటారా..? అంటూ విపక్షాలు మండిపడ్డారు. సియం వైఖరిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో పట్టణం బిజెపి నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.

**ముందస్తు అరెస్టులను ఖండించిన ప్రజా సంఘాలు.**

మంచిర్యాల జిల్లా నూతన సమీకృత కలెక్టర్ భవన సముదాయ ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాలో పలు చోట్ల ప్రజాసంఘాల నాయకులను విపక్షాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి కాదాసి రవీందర్ ఎం వి గుణ, కాంగ్రెస్ బి జె పి పార్టీల నాయకులను విద్యార్థి సంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఖండించి న ప్రజాసంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

(మిగతా 2లో..)

# నిరుద్యోగ భృతి...

# ఏమైంది కేసిఆర్..?

## బహిరంగ సభలో సిఎంకు నిరసన సెగ

## అర్ధాంతరంగా సమావేశం ముగించుకుని వెళ్ళిన సియం



మంచిర్యాల బ్యూరో, జూన్ 09, ప్రజాపాలన: సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక బహిరంగ సభలో సియంకు చేదు అనుభవం ఎదురైంది. బారాస చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ విపక్షాల పై మండిపడుతున్న నేపథ్యంలో స్థానిక నిరుద్యోగుల నుంచి నిరసన సెగ తగిలింది. వికలాంగులకు శుభవార్త అంటూ వారికి ఇచ్చే పెన్షన్ 2116 కు మరో వెయ్యి పెంచుతున్న పంతులు సియం ప్రకటించడంతో సభలో నుంచి పలువురు యువకులు బిగ్గరగా అరుస్తూ సియం స్పీచ్ ను అడ్డుకున్నారు. నిరుద్యోగుల భృతి ఏమైంది కేసిఆర్ సార్ అంటూ ప్రశ్నించారు. దీంతో యువకులను పోలిసులు వారించే ప్రయత్నం చేసినా అల్లరి ఎక్కువ అయ్యేసరికి సమాధానం చెప్పలేక అర్థాంతరంగా సమావేశం ముగించుకుని సియం వెళ్లి పోయారు.

## అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఈడీని ఉసిగొల్పుతున్న కేంద్రం : అశోక్ గెహ్లాట్



జైపూర్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఈడీ దాడులు చేపడుతోందని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఈడీని కేంద్రం ఉసిగొల్పుతుందని ఆయన పేర్కొన్నారు. సికార్ జిల్లాలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో ప్రశ్నా పత్రం లీకేజీ ఆరోపణలపై రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఈడీ సోదాలు చేపట్టిన నేపథ్యంలో గెహ్లాట్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈడీతో పాటు ఇతర కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, దర్యాప్తు సంస్థలు ఒత్తిడి కింద పనిచేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో రాజ్యాంగానికి కాషాయ పాలకులు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుంటే ఆయా రాష్ట్రాలకు దర్యాప్తు సంస్థలను పంపుతున్నారని దుయ్యబట్టారు.పాలకుల ఒత్తిడికి తలొగ్గి పనిచేయవద్దని తాను దర్యాప్తు సంస్థలను కోరుతున్నానని సీఎం చెప్పారు. బీజేపీ నిత్యం కాంగ్రెస్ రహిత భారత్ గురించి మాట్లాడుతుందని, అయితే గెలుపు ఓటములు ఎలా ఉన్నా దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం తమ బాధ్యతని గుర్తుచేశారు.


మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని
ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8.యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9.కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్ కీ టీవీ ఛానల్
(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

## గోవిందపురం ఎల్ గ్రామంలో బడిబాట కార్యక్రమం



బోనకల్ జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు బడిబాట, కార్యక్రమం, బోనకల్ మండలం గోవిందపురం, ఎల్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బృందం ప్రధానోపాధ్యాయులు, గ్రామంలో ఎస్సీ కాలనీలో పర్యటించి గ్రామ పెద్దలను, బడి ఈడు పిల్లలను కలిసి ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాముఖ్యతను అక్కడ అందుతున్న నాణ్యమైన విద్య, ఒత్తిడి లేని విద్య, ఆహ్లాదకరమైన వాతావరణ పరిస్థితులు ఉచిత సౌకర్యాల గురించి. వివరించడం జరిగింది. విద్యార్థుల, తల్లిదండ్రులు తమ పిల్లను పాఠశాలలో చేర్పించాలని. తెలియజేశారు. పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు, లేక టీచర్స్ ఇబ్బంది పడుతున్నారని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు వెంటనే టీచర్స్ ని పెట్టి భర్తీ చేయాలని టీచర్ల బృందం మండల విద్యాశాఖ అధికారి, డీఈవో, జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు, ఉండవలసి ఏడుగురే విద్యను అభ్యసిస్తున్నారని ఈనెల చివరికల్లా విద్యార్థుల, విద్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయుల బృందం కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కారంగుల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి శివ, గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, గ్రామ పెద్దలు ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలవద్దకు చేరువయ్యేందుకు ఆర్టీసీలో విలేజ్ బస్ ఆఫీసర్లు



మధిర జూన్ 9 ప్రజాపాలన ప్రతినిధి: టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి , ఎండి విసి సజ్జనార్ ఆదేశానుసారం ఆర్టీసీలో వినూత్న కార్యక్రమం లివిలేజ్ బస్ ఆఫీసర్లి వ్యవస్థను శుక్రవారం మధిర డిపోలో ప్రారంభించడం జరిగింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా గ్రామాలలో ఉన్న విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, దివ్యాంగులకు మరియు సామాన్య ప్రజలకు విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ లిగ్రామ ప్రజలకు-ఆర్టీసీకి మధ్య ఒక వారధిగాలి ఉండే విధంగా ఏర్పాటు చేయడమైనది. మధిర డిపో పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామానికి ఒక విలేజ్ బస్ ఆఫీసర్ నియమించడం జరిగింది. డిపో మేనేజర్ %ం% దేవదానం గారి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రనానికి మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ రమాదేవి ముఖ్యఅతితులుగా హాజరై విలేజ్ బస్సు ఆఫీసర్లకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఆఫీస్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా....! అభివృద్ధి..?

(మొదటి పేజీ తరువాయి)

**కెసిఆర్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**



కెసిఆర్ మంచిర్యాల పర్యటనను నిరసిస్తూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి మళ్ళీ ఒక్కసారి ప్రజలను మోసం చేయడానికి కేసిఆర్ జిల్లాకు వస్తున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లాలో కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో చెన్నూర్ మంచిర్యాల అసెంబ్లీ లలో వరదలు వచ్చి వేల ఎకరాలు పంట నష్టం జరిగితే రాలేదని రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని , పట్టణంలో ని వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లించలేదని , పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు , దళితులకు దళిత బందు, ఇవ్వకుండా ఏ మొఖం పెట్టుకొని జిల్లా పర్యటనకు వస్తున్నారని బిజెపి నాయకులు ప్రశ్నించారు.

# బిసి కులవృత్తులకు లక్ష ఆర్థిక సహాయం

**అటవీ పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**



మంచిర్యాల బ్యూరో, జూన్ 09, ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించడం కోసం లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అటవీ పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారందశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాలను స్థానిక దివ్యాగార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పి చైర్పర్సన్ విజయలక్ష్మి, జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి ల తో కలిసి ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలనగావించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని , దీనివల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయాని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా బిసి కులవృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న 19 గురుకులాలు నేడు 294 పాఠశాలలు జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యా ర్థులు 2023-24 విద్యా సంవత్సరానికి 1,81,880 పెరిగారని, గురుకులాలకు వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు ఒక రూపాయికే కిలో సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్యానిధి ద్వారా ప్రతి సంవత్సరం 300 మందికి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి 100116 రూపాయలను అమ్మాయిల వివాహానికి కానుకగా ఇవ్వడం, బీసీ కులాల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ మహానగరంలో ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి ఏర్పాటు చేయడం జరిగిందని 17 కులాలను రాష్ట్ర బీసీ జాబితాలో చేర్చడంతో పాటు బీసీలలో అత్యంత వెనుకబడిన కులాల కోసం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, నాయి బ్రాహ్మణ రజక వృత్తిదారుల ఆదాయాన్ని పెంపొందించడానికి ఉచితంగా 250 యూనిట్ల వరకు విద్యుత్తు దుకాణాలకు అందించడం,బీసీ రిజర్వేషన్లు పొడిగించడం, నూతన బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం, బీసీ, ఈ బీసీల కొరకు ఇప్పటివరకు 6,14, 640 కుటుంబాలకు 5629.74 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతి బాపూలే బిసి ఓవర్సీస్ విద్యానిధి ద్వారా 3354 మంది విద్యార్థులకు 346.21 కోట్లను అందజేయడం, పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం కింద ఇప్పటివరకు 13812601 మంది విద్యార్థులకు 11247.97 కోట్ల రూపాయలు అందజేయడమైనదని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు 52746 మంది అభ్యర్థులకు 60.83 కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించిన వివిధ కోచింగ్ ప్రోగ్రామ్లలో శిక్షణ పొందారన్నారు. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి 10,000 చొప్పున రైతులు లబ్ధి పొందుతున్నారు ఏదైనా ప్రమాదవశాత్తు రైతు చనిపోతే రైతు బీమా పథకం కూడా వర్తిస్తుంది అంతేకాకుండా దళితుల అభ్యున్నతికై దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని నాయి బ్రాహ్మణులచే నడపబడుచున్న షౌరశాలలకు ఒక్కొక్కదానికి 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా 35522 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో ప్రవంతి, సంక్షేమ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్ల తెలంగాణ సంక్షేమం...యావత్ దేశానికి సందేశం

## గుడి బడి లేని ఊరు లేదు
## సంక్షేమ పథకాలు అందనిగడప లేదు
## బీసీల్లో కులవృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం
## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య







చేవెళ్ల,జూన్ 09, (ప్రజపాలన): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాలను మండల కేంద్రంలో వీరయ్య గార్డెన్ లో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ లో గుడి లేని ఊరు లేదు కేసిఆర్ సంక్షేమ పథకం అందని గడప ఉండదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది అన్నారు. దశాబ్ద కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సకల జనులకు సబ్బండవర్ణాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పనితీరును ప్రజలకు తెలిపారు.కెసిఆర్ 14 సంవత్సరాల నిరంతర పోరాటమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిదర్శనమన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శాఖల వారీగా ప్రతి రోజు కార్యక్రమలు చేపట్టడం జరుగుతుంది. గత ప్రభుత్వాల హయాంలో 60 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పది సంవత్సరాలలో చేసి చూపించారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడం గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాలలో కరెంటు,త్రాగు నీరు లేక రోడ్లపై బిందెల ప్రదర్శనలు దర్శనమిస్తు... ప్రజలు కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో త్రాగునీటి కోసం బోర్లు వేసి సర్పంచులు లక్షల రూపాయలు ఖర్చుచేశరన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లుగా పూర్తికాని ప్రాజెక్టులను తెలంగాణ వచ్చాక కాలేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తి చేయడంతో చెరువులు కుంటలు నిండాయన్నారు. వృద్ధులకు వికలాంగులకు,వితంతు ఒంటరి మహిళలకు, ఎయిడ్స్, బోధకాలు బాధితులకు,బీడీ,గీత చేనేత కార్మికులకు,పెన్షన్ అమలు చేస్తున్నామన్నారు. పేదింటి ఆడబిడ్డల కష్టాలు తెలిసిన కెసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు రైతుబంధు అలాగే రైతు చనిపోతే రైతు కుటుంబానికి వారం రోజుల్లో ఐదు లక్షల బీమా అందించి ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా చెరువుల పూడికను తీయడం వలన చెరువులు నిండు కుండల ఉన్నాయన్నారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులకు దళిత బాంధవుడు అయ్యాడని అన్నారు. కేసీఆర్ కిట్టు ద్వారా గర్భిణీలకు ప్రభుత్వం తల్లి పాత్ర పోషిస్తుందని రక్తహీనత సమస్య ఉన్నవారికి న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నారని అన్నారు. అందత్వరహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించాలని ఉద్దేశంతో రాష్ట్రంలో కంటి వెలుగు పథకాని అమలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ త్వరలో గృహలక్ష్మి పథకం అమలు చేస్తారని ఈ పథకం ద్వారా వారికి లక్షా నుంచి మూడు లక్షలు చొప్పున అందిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చి పేద పిల్లలు చదువుకోవడానికి 1200 రెసిడెన్షియల్ స్కూల్స్ కళాశాలలు,బిసి పిల్లలు చదువుకోవడానికి జ్యోతిరావు పూలే స్కూల్స్,మైనారిటీ స్కూల్స్ ఏర్పాటు చేశారన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు విదేశాలలో చదువుకోవడానికి ఓవర్సీస్ స్కాలర్షిప్ 25 లక్షలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు దశాబ్ద కాలంలో సంబండ వర్ణాలకు సకల సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో శంకర్ పల్లి,కోండకల్ రైల్వే కోచ్ షాబాద్ చందన వెల్లి లో బహుళ జాతి కంపెనీలు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వచ్చాయన్నారు. ఇలా ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలంతా ఆదరించాలని మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు విజయలక్ష్మి ,ప్రశాంతి,గోవర్ధన్ రెడ్డి,కాలే భవాని,జయనక్షేత్రం,జడ్పిటిసిలు,మర్పల్లి మాలతి, కాలే జయమ్మ,కాలే శ్రీకాంత్, సర్పంచులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నాగిరెడ్డి,మహేందర్ రెడ్డి,ఆర్డీవో వేణుమాధవరావు,ఎంపీడీవో రాజ్ కుమార్,ఎంపీవో విఠలేశ్వర్,ఐదు మండలాల తహసీల్దార్ లు ఎంపీడీవోలు,ఎంపీఓలు,అర్ఐ లు,వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత అన్ని శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రూ.4,116 పింఛన్

(మొదటి పేజీ తరువాయి)



సింగరేణికి లాభాలు గతంలో రూ.300-400 కోట్లు మాత్రమే ఉండేది. ఇవాళ రూ.2,184 కోట్ల లాభాలు గడించింది. గతంలో రూ.50-60 కోట్లు బోనస్ ఇచ్చేవారు. కానీ, ఈసారి దసరాకు సింగరేణి కార్మికులకు ఇచ్చే బోనస్ రూ.700 కోట్లు పంచబోతున్నాం అని పేర్కొన్నారు. ఆనాడు కంపెనీకి వచ్చే లాభాల కన్నా మూడు రెట్లు బోనస్ ఇచ్చే పరిస్థితికి సింగరేణిని తీసుకొచ్చాం మని తెలిపారు

**భారాస ప్రభుత్వం ప్రమాద బీమాను పెంచి రూ.10లక్షలు ఇస్తోంది**

సింగరేణి సంస్థను గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆగం చేసింది. ఇప్పుడు సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కేంద్రంలోని భాజపా చూస్తోందని అన్నారు. దేశంలో సరిపడా బొగ్గు ఉన్నా.. ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేస్తోందని విమర్శించారు. సింగరేణిని కాంగ్రెస్ సగం ముంచితే, భాజపా పూర్తిగా ముంచుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలోహాకేవలం 6453 ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ,. తెలంగాణ వచ్చిన తర్వాత ఏకంగా 19,463 ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 1,556 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్న సియం, కార్మికులు దురదృష్టవశాత్తు చనిపోతే కేవలం రూ.లక్ష ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపేసుకుందని కానీ, భారాస ప్రభుత్వం ప్రమాద బీమాను పెంచి రూ.10లక్షలు ఇస్తోందని అన్నారు. రిటైర్మెంట్ తీసుకున్నాక రూ.25లక్షలు ఇస్తున్నమని ,. కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం వడ్డీ లేకుండా రూ.10 లక్షలు రుణసాయం అందిస్తున్నట్లు చెప్పారు

**ధరణి పోతే దళారీల రాజ్యమే..**

మూడేళ్లు కష్టపడి ధరణి పోర్టల్ను రూపొందించామని, దీంతో మండల కేంద్రంలోనే గంటసేపట్లో భూమి రిజిస్ట్రేషన్ అవుతోందన్నారు. ధరణి పుణ్యం వల్లే రైతుబంధు, రైతుబీమా అమలవుతోందన్న సియం ధరణితో రైతు భూమిని ఎవరూ ఆక్రమించకుండా చేశాంమని పేర్కొన్నారు. వీఆర్వో, తహశీల్దార్కు లంచం ఇచ్చే పని లేకుండా చేశాం. ధరణి లేకుంటే రైతుబంధు ఎలా వస్తుందో ప్రజలు ఓసారి ఆలోచించుకోవాలి. ధరణి పోర్టల్ పోతే మళ్లీ దళారీల రాజ్యం వస్తుందని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామన్న వాళ్లనే సముద్రంలో వేయాలి" అని కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్నత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్లు నల్లాల భాగ్యలక్ష్మీ, కోవ లక్ష్మీ, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్, ఖానాపూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్య, ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, రేఖానాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారి మల్లిక పాండు నియమక పత్రాన్ని అందజేసిన టిపిసిసి ఉపా అధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేది 9 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ పిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్న చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జెనిగే సంతోష బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సుబ్బురు మల్లిక కు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ ఆకుల మమత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ రెడ్డి, ఏదుల పాండురంగ రెడ్డి, సుబ్బురు పాండు, టోనీ బాల్ రెడ్డి, యంజాల లక్ష్మయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు మద్దతు ధర పెంచిన సందర్భంగా పాలాభిషేకం చేసిన ఇబ్రహీంపట్నం బిజెపి నాయకులు






ఇబ్రహీంపట్నం జూన్ తేది 9 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపల్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని .నరేంద్ర మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కారిక్రమం ఉదేశ్యం దేశంలో రైతులకు పంట మద్దతు ధర పెంచినందుకు నరేంద్రమోదీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. కానీ దేశములో 60 సంత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించి ఏ ఒక రోజు రైతులకు మద్దతు ధర ప్రకటించలేదు. ఆదేవిదంగా రాష్ట్రంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం 9 సంత్సరాలు పరిపాలించి ప్రభుత్వం ఏ రోజు కూడా మద్దతు ధర ప్రకటించలేదు. కానీ రైతు ప్రభుత్వము అని చెప్పుకుంటూ రైతులను మోసము చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో రైతుకు పసాల్ భీమా అమలు చేయలేదు. కానీ దేశములో రైతు శుభిక్షణగా ఉండాలని రైతులకు అన్ని రకాలుగా సబ్సిడీలు ,మద్దతు ధర ప్రకటిస్తున్న నరేంద్రమోదీ గారి ప్రభుత్వం. 2014 కంటే ముందు వరి ధాన్యం ధర క్వింటాలు 1400 వందల రూపాయలు ఉంటే 2023 సంత్సరానికి నరేంద్రమోదీ ప్రభుత్వం 2023-2024 గాను 2,203 రూపాయలకు గాను అన్ని పంటల పైన 200 నుంచి 800 రూపాయల వరకు నరేంద్రమోదీ ప్రభుత్వం పెంచడం జరిగింది. కావున ఇట్టి పాలాభిషేకనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల. భాస్కర్ . కొత్త.అశోక్ గౌడ్ ,కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జక్క .రవిందర్ రెడ్డి . సీనియర్ నాయకులు సూరంపల్లి.కాళీదాస్ , రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు. తాళ్ల. వెంకటేష్ గౌడ్ . అదేవిధంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు బుడిద. నర్సింహారెడ్డి . మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు రాఘవేంద్ర స్వామి , అశోక్ , శ్రీశైలం , అదేవిదంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి విజయ్ ,రూపక్,సంతోష్ మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగోనడం జరిగింది.

## మాసబ్ చెరువు ను కబ్జాలకుగురి కాకుండా చూస్తామని తెల్పిన ప్రభుత్వ అధికారులు




ఇబ్రహీంపట్నం జూన్ తేది 9 ప్రజాపాలన ప్రతినిధి: మాసబ్ చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మాసాబ్ చెరువును కబ్జానుండి కాపాడాలని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఈ నెల 6వ తేదీ న ఇచ్చిన ఆర్డర్ కాపీలను సంబంధిత అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,ఇబ్రహీంపట్నం ఆర్ డిఓ,ఇర్రిగేషన్, ఎం ఆర్ ఓ, స్థానిక మున్సిపల్ కమిషనర్ గార్లకు కోర్టు ఆర్డర్ అనుసరించి ఇకనైనా కబ్జాదారుల నుండి చెరువు ను కాపాడాలని కోరారు. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ కోర్టు ఆర్డర్ ప్రకారం ఇక పై ఎలాంటి కబ్జాను,డంపింగ్ ను కానివ్వకూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్ పోరాట సమితి ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి రమావత్ కళ్యాణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి గుత్తా మహేందర్ రెడ్డి ,కార్యదర్శి వద్దిగళ్ల బాబు,కార్య నిర్వాహక కార్యదర్శి మల్లెల ఉపేందర్, మైలారం బాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతమ్



మధిర జూన్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వి పి గౌతం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎమ్మెల్సీ కొండ బాల కోటేశ్వరరావు పాల్గొన లబ్ధిదారులకు ఇళ్ల స్థలం సంక్షేమం ద్వారా లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 9000 వేల కుటుంబాలు లబ్ధిపొందాయి ఈ పథకాలు వచ్చిన తర్వాత బాల్య వివాహాలు తగ్గిపోయాయి. ఆసరా పింఛన్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో ఆసరా పెన్షన్లు కింద నలభై కోట్ల రూపాయలను ప్రతినెల ప్రభుత్వం జమ చేస్తుంది. దశాబ్దితవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు 3 కొత్త 3 పథకాలను ప్రారంభించడం జరుగుతుంది. ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం పట్టాలు కొరకు 2000 మంది లబ్ధిదారులకు ఈరోజు ఇవ్వటం జరుగుతుంది. అందులో మధిర నియోజకవర్గ పరిధిలో ఎర్రిపాలెం మండలంలో లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు. ఇంటి స్థల లబ్ధిదారులందరకు శుభాకాంక్షలు తెలిపారు. లిరెండవ పథకంలి చేతి వృత్తుల వారికి కుమ్మరి వడ్డెర వడ్రంగి నాయి బ్రాహ్మణ రజక లాంటి వృత్తిమీద ఆధారపడే వారిక ఈరోజు నుండి తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం చేస్తుంది. జూన్ 6 నుండి దరఖాస్తులకు ప్రభుత్వము పోర్టులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంట్లో అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చు. మూడవ కార్యక్రమం యాదవులకు, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సాయంత్రం లోపు లబ్ధిదారులకు గొర్రెలు అందుతాయి. ముఖ్యమంత్రి మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రతి పేద కుటుంబానికి లబ్ది కోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తా ఉన్నది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం లలిత మున్సిపల్ చైర్మన్ మొండితోక లత. గుర్రం రామారావు మండల టౌన్ అధ్యక్షులు వార్డు కౌన్సిలర్లు ఎంపీపీ శిరీష పలుమండలాల అధికారులు ఎంపీపీలు సర్పంచులు పాల్గొన్నారు.

## మాలలు జెఏసి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా





హైదరాబాద్ 9 జూన్ ప్రజాపాలన: మాల సామాజిక భవన్ మరియు దళిత బంధు లో మాలలకు 50% కేటాయించాలనే డిమాండ్లతో జేఏసీ ఆధ్వర్యంలో మాలల మహాధర్నా ఇంద్ర పార్కు ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున నిర్వహించారు. మాల సామాజిక భవన్ కు స్థలాన్ని నిధులను కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా దళిత బంధు రెండో విడతలో మాల లకు 50% యూనిట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాల ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలల మహా ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ధర్నాను విజయవంతం చేశారు. తమ హక్కుల కోసం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గర్జించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో వివిధ రూపాల్లో ముందు వరుసలో నిలబడి పోరాడిన పోరాట యోధులు మాలలు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది మాలలే అని చెప్పారు. అలాంటి మాలలకు సామాజిక భవన్ కోసం స్థలాన్ని నిధులను కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని దళిత బంధు మొదటి విడతలో మాలల కు తీవ్ర అన్యాయం జరిగిందని రెండవ విడతలో 50% యూనిట్లను మాలలకు కేటాయించాలన్నారు . మాలాల్ని విస్మరించే శాసనసభ్యులకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమిస్తామని తెలిపారు . తక్షణమే మా డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాలల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, పుణ్య భాను ప్రకాష్, పేరోజ్ మహేశ్వరులు, గోపోజి రమేష్, కోతి ఇందిరా తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమన్నె శ్రీధర్, కుంద మల్లికార్జును,లకమళ్ళ మధుబాబు కొమ్మతోటి పౌలు జట్టి వెంకటేష్ జంగా శ్రీనివాస్ కుంబాల రాజేష్, ఎడ్ల కృష్ణ జంజీరపు ఎల్లేష్,ఎడ్ల కృష్ణ,బైండ్ల శ్రీనివాస్ బాపనపల్లి ప్రమోద్,బంగి ఆనంద్,చిటట్టి మోహన్ రావు, జంగం గణేష్, కమల్, గోకుల కళ్యాణ్, రామాంజనేయులు,ఆవుల సుధీర్, గాజుల నాగరాజు, మన్నే రంగా, అంజలి,వెంకన్న, రఘురామ్,మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతమ్



మధిర జూన్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వి పి గౌతం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎమ్మెల్సీ కొండ బాల కోటేశ్వరరావు పాల్గొన లబ్ధిదారులకు ఇళ్ల స్థలం సంక్షేమం ద్వారా బీసీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయలు రుణం లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 9000 వేల కుటుంబాలు లబ్ధిపొందాయి ఈ పథకాలు వచ్చిన తర్వాత బాల్య వివాహాలు తగ్గిపోయాయి. ఆసరా పింఛన్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో ఆసరా పెన్షన్లు కింద నలభై కోట్ల రూపాయలను ప్రతినెల ప్రభుత్వం జమ చేస్తుంది. దశాబ్దితవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు 3 కొత్త 3 పథకాలను ప్రారంభించడం జరుగుతుంది. ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం పట్టాలు కొరకు 2000 మంది లబ్ధిదారులకు ఈరోజు ఇవ్వటం జరుగుతుంది. అందులో మధిర నియోజకవర్గ పరిధిలో ఎర్రిపాలెం మండలంలో లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు. ఇంటి స్థల లబ్ధిదారులందరకు శుభాకాంక్షలు తెలిపారు. లిరెండవ పథకంలి చేతి వృత్తుల వారికి కుమ్మరి వడ్డెర వడ్రంగి నాయి బ్రాహ్మణ రజక లాంటి వృత్తిమీద ఆధారపడే వారిక ఈరోజు నుండి తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం చేస్తుంది. జూన్ 6 నుండి దరఖాస్తులకు ప్రభుత్వము పోర్టులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంట్లో అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చు. మూడవ కార్యక్రమం యాదవులకు, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సాయంత్రం లోపు లబ్ధిదారులకు గొర్రెలు అందుతాయి. ముఖ్యమంత్రి మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రతి పేద కుటుంబానికి లబ్ది కోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తా ఉన్నది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం లలిత మున్సిపల్ చైర్మన్ మొండితోక లత. గుర్రం రామారావు మండల టౌన్ అధ్యక్షులు వార్డు కౌన్సిలర్లు ఎంపీపీ శిరీష పలుమండలాల అధికారులు ఎంపీపీలు సర్పంచులు పాల్గొన్నారు

## నాణ్యతలోపించిన గబ్బిలాలపేట సీసీ రోడ్డు



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి): జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18, 19వ డివిజన్ మెయిన్ రోడ్డు నందు, పది మాసాముల క్రితం కోట్లు ఖర్చుపెట్టి సిసి రోడ్డు వేయడం జరిగింది, నాణ్యత లేక రోడ్డు బీటలు వాడడం, కంకర ఇసక తేలడం సిమెంటు బూడిదైపోవడం జరుగుతుంది, ఏమి టెక్నాలజీ ఉపయోగించి సిసి రోడ్డు నిర్మించారో గానీ ఫలితం మాత్రం శూన్యం అయిపోయింది, రాజుల పైసా రాళ్లపాలు గాక, ప్రజాధనం కాంట్రాక్టర్ల ఘర్షల్లోకి రాజకీయ రాబందుల కీసల్లోకి వెళ్లిందని ప్రజల అభిప్రాయం, సంవత్సరం తిరగకముందే రోడ్డు ఇలా గుంతల మయం అవుతుంటే బాధ్యులు ఎవరు, అవినీతి రోడ్డుపైన పాదరసముల కనబడుతుంటే పట్టుకునే వారు ఎవరు, ఇప్పటికైనా మంత్రి మల్లారెడ్డి చొరవ చూపి సీసీ రోడ్డు కాంట్రాక్టర్ ప్లానింగ్ ఇంజనీర్ ని విచారించి నాణ్యతలేని రోడ్డు వేసినందుకు చట్టపరంగా శిక్షించవలసిందిగా డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం నందు మహా అన్నదానం



మధిర జూన్ 9 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం దేవాలయం నందు ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ శుక్రవారం అన్నదాన కార్యక్రమమును యడ్లపల్లి సుధీర్ శిరీష వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవమునకు విచ్చేసిన జడ్పిటి చైర్మన్ లింగాలకమలరాజు.



ఎర్రుపాలెం జూన్ 9 శుక్రవారం (ప్రజా పాలన ప్రతినిధి): మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం గ్రామంలో జరుగుతున్న పెనుగొండ రవి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు స్థానిక ప్రజాప్రతినిదులతో విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ,ఎర్రుపాలెం మండల బిఆర్ఎస్ కార్యదర్శి యన్నం.శ్రీనివాసరెడ్డి, భీమవరం ఎంపిటిసి సంక్రాంతి కృష్ణారావు, గుంటుపల్లి గోపవరం సర్పంచి కోటా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ హెూదాలో ఉన్నటువంటి పెద్దలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 10, జూన్ 2023

## అటకెక్కిన హంద్రీనీవా వల్లనే ఆ జిల్లాలు ఎడారి!

అధికారికంగా ఎట్టి నీటి కేటాయింపులు లేకుండా పర్యావరణ అనుమతులు లభించకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతంలో తంబళ్లపల్లి పుంగనూరు నియోజకవర్గాల్లో నిర్మింపబడుతున్న మూడు రిజర్వాయర్లపై గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఆంక్షలు పెట్టి తదనంతరం వంద కోట్లు అపరాధం విధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి సన్నిహితులు, మంత్రి పెద్దిరెడ్డి తనయులు రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో థార్ ఎడారి తర్వాత చిత్తూరు పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాలు అట్టడుగుకు పోయాయనే కఠోర సత్యాన్ని చెప్పారు. ఇది నూటికి నూరు శాతం నిజం. అంతేకాదు హంద్రీనీవా ప్రాజెక్టు అమలు జరుగుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఇందుకూ మినహాయింపు కాదు. గమనార్హమైన అంశమేమంటే ప్రకృతి ప్రకోపం కన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు ఎక్కువ కారణమనే అంశాన్ని మాత్రం మిథున్ రెడ్డి చెప్పలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వ్యవసాయం పూర్తిగా వర్షాధారంగా నైరుతి రుతుపవనాలను బట్టి సాగుతుంది. ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఈ ప్రాంతంలో ఏ మాత్రం వుండదు. బోర్లు బావుల కింద టొమాటో లాంటి వాణిజ్య పంటలు కొద్ది ప్రాంతాల్లోనే సాగుచేస్తారు. చెరువుల కింద సాగు అంతంత మాత్రమే! అకాల వర్షాలు, అనావృష్టికి లోనైనపుడు వాణిజ్య పంటల సాగు కూడా రైతులకు జూదంగానే మిగిలిపోతోంది. పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ప్రకటన అక్షర సత్యమైనా ఎందుకీ దుస్థితి ఇంకా కొనసాగుతోంది? ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత తొలిసారిగా రాయలసీమ పర్యటనకు వెళ్లిన సమయంలో ఆయన సూచనల మేరకు 2019 అక్టోబరు నెలలోనే అప్పట్లో కర్నూలు చీఫ్ ఇంజనీరుగా ఉన్న ఇప్పటి రాష్ట్ర ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ నారాయణ రెడ్డి రూ.33,134 కోట్ల వ్యయంతో పలు పథకాలకు రూపకల్పన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఈ ప్రతిపాదనల్లోనే హంద్రీనీవా ప్రాజెక్టు రూపురేఖలు పూర్తిగా మార్చేందుకు రెండు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇప్పుడున్న ప్రధాన కాలువను విస్తరించి సిసి లైనింగ్ చేయడంతో ప్రస్తుతం ఉన్న నీటి విడుదల సామర్థ్యం 3850 క్యూసెక్కుల నుంచి (ప్రస్తుతం రెండు వేల క్యూసెక్కులకు మించడం లేదు) ఆరు వేల క్యూసెక్కుల విడుదలకు సామర్థ్యం పెంచాలన్నది ఒక ప్రతిపాదన. అలాగే ప్రస్తుతమున్న ప్రధాన కాలువకు సమాంతరంగా ఆరువేల క్యూసెక్కుల నీరు ప్రవహించే మరో కాలువ నిర్మాణానికి రూ.పది వేల కోట్ల వ్యయంతో మరో పథకం ప్రతిపాదించబడింది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఏ రూపంలో ఉన్నాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదిలా వుండగా 2021 మే నెల ప్రాంతంలో హంద్రీనీవా ప్రస్తుతమున్న ప్రధాన కాలువను 6300 క్యూసెక్కులు విడుదల సామర్థ్యంతో విస్తరించేందుకు ప్రతిపాదనను రూ.6182 కోట్ల వ్యయంతో రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించింది. తొలుత హంద్రీనీవా ఎత్తిపోతల పథకంలో 120 రోజుల్లో 40 టియంసిల నీరు తరలించే విధంగా డిపిఆర్‌లో ఆమోదింపబడగా ఇప్పుడు కృష్ణలో వరద ఉండే రోజులు తగ్గిపోయినందున 78 నుంచి 80 రోజుల్లో 40 టియంసిలు తరలించే విధంగా కాలువ సామర్థ్యంతో పాటు పంపింగ్ సిస్టం మెరుగుపర్చబడుతుందని మంత్రి వర్గం ఆమోదించిన ప్రతిపాదనలో ఉంది. దీన్ని గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఈ ఏడాది శ్రీశైలం జలాశయానికి రెండు వేల టియంసిల నీళ్లు వచ్చినా వరద రోజులు ఎక్కువగా ఉన్నా హంద్రీనీవా నుంచి కేవలం 29 టియంసిలు ఎత్తి పోశారు. అనంతపురం జిల్లా రైతులకే నీళ్లు సరిగా అందనపుడు చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా జలాలు ఏలా ఆశించగలం? ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి తోడు కొంత మేరకు అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు రెండవ దశకు చెంది 26 టియంసిల నీళ్లు కేటాయించగా ఇందులో చిత్తూరు జిల్లాకు పది టిఎంసిలు కృష్ణ జలాలు తరలించే ప్రతిపాదన ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టు నీటి సామర్థ్యం 40 టియంసిలైతే ఉమ్మడి కర్నూలు జిల్లా, కొంత మేర ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెంది తొలి దశకు 14 టియంసిలు కేటాయింపులు జరిగాయి. గమనార్హమైన అంశమేమంటే నీటి కేటాయింపులు లేకుండా పరిపాలన అనుమతి పొందిన మూడు రిజర్వాయర్ల ఆయకట్టు హంద్రీనీవా ప్రాజెక్టు రెండవ దశలో పుంగనూరు బ్రాంచి కాలువ ఆయకట్టు ఒకటి కావడమే! హంద్రీనీవా ప్రధాన కాలువ పశ్చిమ చిత్తూరు జిల్లా కెవి పల్లి మండలం అడవిపల్లి జలాశయంతో ఆఖరౌతుంది. ఇందులోనే తంబళ్లపల్లి డిస్ట్రిబ్యూటరీ వుంది. 2021లో రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం పొందిన విస్తరణ పనులు చేపట్టి ఉంటే ఈ మూడు రిజర్వాయర్ల నిర్మాణం అవసరమే లేదు. హంద్రీనీవా ద్వారా చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి కృష్ణ జలాలు సులభంగా తరలించే అవకాశం ఉండేది. ఇందులో మరో వెసులుబాటును కూడా విస్మరించారు. శ్రీశైలం జలాశయంలో 854 అడుగులకు నీటి మట్టం పడిపోతే గాలేరు నగరి పథకం ద్వారా నీళ్లు తరలించే అవకాశమే లేదు. పైగా రాష్ట్ర విభజన తర్వాత ఏపీలోనే కాదు. ప్రధానంగా సీమకు చెందిన ప్రాజెక్టులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. అయినా హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా 830 అడుగులకు నీటి మట్టం వరకు నీళ్లు తరలించవచ్చు. అంతేకాదు ముచ్చుమర్రి నుండి లింక్ కెనాల్ వుంది కాబట్టి 803 అడుగుల వరకు నీటిని కూడా ఎత్తి పోసుకోవచ్చు. ఇన్ని అవకాశాలు వున్నా మంత్రి పెద్దిరెడ్డి తనతో పాటు తన సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్న తంబళ్లపల్లి పుంగనూరు నియోజకవర్గాలకు పరిమితమయ్యారంటే హంద్రీనీవా విస్తరణపై నమ్మకం లేకేనని భావించాలి. హంద్రీనీవా ప్రాజెక్టు డిపిఆర్ పరిశీలిస్తే రెండవ దశలో చిత్తూరు జిల్లాలో 1,81,400 ఎకరాలకు తాగు నీటితో పాటు సాగునీటిని అందించే విధంగా ప్రతిపాదన ఉంది. హంద్రీనీవా ప్రధాన కాలువ 565 కి.మీ. అయితే అనంతపురం జిల్లాలో 483 కి.మీ. ప్రవహించి మిగతా చిత్తూరు జిల్లాలో సాగి అడవిపల్లి జలాశయం వద్ద ఆఖరౌతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో ప్రధాన కాలువ 400 కిలోమీటర్ల వద్ద నుంచి పుంగనూరు బ్రాంచి కాలువ మొదలౌతుంది. ఈ కాలువ పైననే చెర్లోపల్లి జలాశయముంది. దీని నీటి నిల్వ సామర్థ్యం 1.608 టియంసిలు కాగా దీని నుంచి కదిరి నల్లచెరువు మండలాల్లో 5500 ఎకరాలకు సాగునీరు అందించాలి. కాగా పుంగనూరు బ్రాంచి కాలువ 204 కిలోమీటర్లు సాగి పెద్ద పంజాణి మండలంలో ముగుస్తుంది. ప్రధాన కాలువ నుంచి పుంగనూరు బ్రాంచి కాలువ మొదలైనపుడు దాదాపు 840 క్యూసెక్కులు నీటి ప్రవాహంతో సాగి 86,300 ఎకరాలకు సాగునీరు అందించే ప్రతిపాదన ఉంది. పుంగనూరు బ్రాంచి కాలువ నుంచి కుప్పం బ్రాంచి కెనాల్ మొదలై 143 కిలోమీటర్ల సాగి పరమ సముద్రం చెరువు వద్ద అంతమౌతుంది. కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా పలమనేరు కుప్పం నియోజకవర్గాల్లో 6300 ఎకరాల స్థిరీకరణకు సాగునీరు అందుతుంది. దాదాపు 110 చెరువులకు సాగునీరు సరఫరా జరుగుతుంది. ఇదంతా పరిశీలిస్తే- ఊహా చిత్రం మహా అద్భుతంగా ఉంటుంది. ఎవరి హయాంలో ఏ మేరకు పనులు జరిగాయనే అంశాలు పక్కనబెడితే టిడిపి హయాంలో మదనపల్లె వరకు కృష్ణ జలాలను పారించారు. 2021లో రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించిన హంద్రీనీవా విస్తరణ పథకం అమలు జరిగి ఉంటే ఎగువ ఉండే ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లా వాసులకే కాకుండా దిగువన ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి పైన చెప్పిన ఊహా చిత్రం ఇప్పటికే అమలులోనికి వచ్చేది. గాలేరు నగరి హంద్రీనీవా అనుసంధానం పేర మూడు రిజర్వాయర్ల ఆవశ్యకత వుండేది కాదు. థార్ ఎడారిని తలపిస్తున్న ఉమ్మడి అనంతపురం చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందేది.

### విద్యా సంక్షోభానికి తార్కాణం...

# తెలంగాణ వర్సిటీ వివాదం!





నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం గత రెండేళ్లుగా వార్తల్లో నానుతుంది. మరీ ముఖ్యంగా నెలరోజుల నుంచి ప్రభుత్వంలోని విద్యాశాఖ, యూనివర్సిటి వైస్‌చాన్సలర్ వైరి వర్గాలుగా మారి పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. పాలక మండలి సమావేశాలు, రిజిస్ట్రార్ నియామకం ప్రధాన వార్తలుగా పత్రికలలో పతాక శీర్షికలు అవుతున్నాయి. ఇది కేవలం ఆ యూనివర్సిటి సమస్యగా భావించి పౌరసమాజం, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు మౌనంగా ఉన్నట్లు తోస్తుంది. ఇది ఎంతమాత్రం ఆ యూనివర్సిటి సమస్య కాదు, మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్య సంక్షోభానికి ఇదొక వ్యక్తీకరణ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత యూనివర్సిటీల వీసీల నియామకంలో తీవ్ర జాప్యం జరిగింది. 2014 సంవత్సరంలో పూర్వపు వీసీల కాలపరిమితి తీరిపోతే రెండు సంవత్సరాల వరకు ఐఏఎస్ ఆఫీసర్లు ఇంచార్జి వీసీలుగా విశ్వవిద్యాలయాల పరిపాలన నత్తనడకన సాగింది. 2016లో మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో వీసీల నియామకం జరిగి వీరి కాలపరిమితి 2019తో ముగిసింది. మళ్లీ ఇంచార్జి వీసీల పాలనతో ఉన్నతవిద్య ఎదుగు బొదుగు లేకుండా సాగింది. రెండేళ్ల తర్వాత 2021 మే నెలలో పూర్తికాలపు వీసీల నియామకం జరిగింది. తెలంగాణ విశ్వవిద్యాలయానికి కూడా అప్పుడే ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సీనియర్ ఆచార్యుడు రవీందర్ గుప్తాను వీసీగా ప్రభుత్వం నియమించింది. సెర్చ్ కమిటి ప్రతిపాదన, ఇంటలిజెన్స్ రిపోర్ట్స్ ఆధారంగా వీసీలను నియమించడం ప్రభుత్వానికి ఉండే ఆనవాయితి. ఈ వడపోతనంతా దాటుకొని ప్రొఫెసర్ రవీందర్ గుప్త వీసీగా నియమించబడ్డాడు. ఆయన వీసీ అయ్యాక అదే విశ్వవిద్యాలయంలో సీనియర్ ప్రొఫెసర్ అయిన కనకయ్యను రిజిస్ట్రార్‌గా నియమించారు. రిజిస్ట్రార్ నియామకం విశ్వవిద్యాలయం పాలక మండలి (ఈసీ) ఆమోదంతో జరుగుతుంది. ఒక వేళ ముందస్తుగా రిజిస్ట్రార్ నియామకం జరిగినా తొంభై రోజులలోపు పాలక మండలి ఆమోదం తీసుకోవాలని తెలంగాణ విశ్వవిద్యాలయం చట్టం చెబుతుంది. ఆ తర్వాత జాయింట్ రిజిస్ట్రార్ పేరు మీద రిజిస్ట్రార్ నియామక ఉత్తర్వు వెలువడుతుంది. ఏ యూనివర్సిటీ పాలకవర్గానికైనా వీసీ ఛైర్మన్‌గా, రిజిస్ట్రార్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. పాలకవర్గంలో ప్రభుత్వ ప్రతినిధులుగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ కమీషనర్ మరికొందరు విద్యావేత్తలు కలిపి మొత్తం పదమూడు మంది సభ్యులుగా ఉంటారు. సభ్యులందరికి సమాన హోదా ఉంటుంది. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే ప్రశ్న తలెత్తకూడదు. కానీ ఒక ఐఏఎస్ ఆఫీసర్ వీసీలతో సహా మిగతా పాలకవర్గం సభ్యులను తటస్థం చేసి ఒక్కరే చక్రం తిప్పుతున్నట్లు అనేక విమర్శలు వస్తున్నాయి. ఐఏఎస్ అధికారి ముందస్తు అనుమతి తోటే పాలకవర్గం ఎజెండాను వీసీలు తయారుచేసి తర్వాత నామమాత్రంగా జరిగే ఈసీ అనుమతి తీసుకునే అనివార్యతలోకి వీసీలను ఆ అధికారి నెడుతున్నట్లుగా పరిణామాలను బట్టి అర్థమవుతుంది. తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కనకయ్య నియామకానికి ఆమోదం కోసం వీసీ రవీందర్ గుప్త ఈసీలో ప్రతిపాదన పెడితే ఈసీకి కార్యదర్శిగా వ్యవహరించే కనకయ్యను అవమానకరంగా బయటకు పంపించి ఆయన నియామకానికి ఆమోదం ఇవ్వకుండా సదరు ఐఏఎస్ అధికారి తన అభిప్రాయమే మొత్తం ఈసీ అభిప్రాయంగా మినిట్స్‌లో నోట్ చేయించి ఉత్తర్వును జారీ చేయించాడు. ప్రొఫెసర్ కనకయ్యను తొలగించాక తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఐదుగురు రిజిస్ట్రార్లు మారారు. ఈ క్రమంలోనే వీసీ రవీందర్‌గుప్తకు విద్యాశాఖకు మధ్య వివాదం మొదలయింది. ఇరవై నెలలుగా అనేక వివాదాలకు నిలయంగా మారిన విశ్వవిద్యాలయం మీద శ్రద్ధ పెట్టని రాజకీయ నాయకత్వమూ, ఉన్నత అధికారులు వీసీకి ప్రతికూలంగా పత్రికా ప్రకటనలు ఇచ్చారు తప్ప లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వలేదు. ఇప్పుడు తిరిగి ప్రొఫెసర్ కనకయ్యను వీసీ, రిజిస్ట్రార్‌గా నియమించగానే విద్యాశాఖ అధికారుల నుంచి కనకయ్య నియామకం చెల్లదని ప్రొసీడింగ్ వచ్చింది. మధ్యలో ఇంతమంది రిజిస్ట్రార్లు మారినప్పుడు కానీ, వీసీ అకారణంగా కొందరు ప్రొఫెసర్లను సస్పెండ్ చేసినప్పుడు కానీ, నోటీస్‌లు ఇచ్చి మానసికంగా వేధించినప్పుడు కానీ, యూనివర్సిటీ నిధుల వినియోగంలో జరిగిన అవకతవకల సందర్భంలో కానీ, హేతుబద్ధత లేని తాత్కాలిక నియామకాలు జరిగినప్పుడు కానీ స్పందించకుండా మౌనంగా ఉన్న విద్యాశాఖ అధికారులు కనకయ్య విషయంలో మాత్రం ఇరవై నాలుగు గంటలు గడవక ముందే స్పందించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తాను దళితుడిని కావడం వలననే అధికారులు పలుమార్లు అవమానిస్తున్నారని వ్యక్తమవుతున్న కనకయ్య ఆవేదనను నిజమనుకునే ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పాలి? ఈ విశ్వవిద్యాలయంలో ఇంతటి వివాదం జరుగుతుంటే విద్యాశాఖమంత్రి నుంచి కనీస స్పందన లేదు. ఏదైన ఒక ప్రభుత్వ శాఖలో సమస్య వస్తే, వివాదం ఏర్పడితే, అవినీతి జరిగితే సదరు శాఖకు సంబంధించిన మంత్రి వెంటనే స్పందించడం పార్లమెంటరీ సంప్రదాయం. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పేపర్ లీకేజీ సందర్భంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రులు రాజీనామ చేసిన చరిత్ర మనకు ఉంది. మొన్నటికి మొన్న గ్రూప్-1 పేపర్ లీకేజీ విషయంలో మంత్రిగా కేటీఆర్ మాట్లాడారే కానీ అధికారులు నోరు విప్పలేదు. మరి తెలంగాణ యూనివర్సిటీ విషయంలో మాత్రం మౌనం ఏలా? అధికారుల అతి జోక్యం ఎందుకు? మనందరికి తెలియవలసిన ఒక సంఘటన తెలంగాణ యూనివర్సిటీలో జరిగింది. తెలంగాణ పునర్నిర్మాణంలో రచయితగా, పరిశోధకుడిగా విశేష కృషి చేసిన డా. బాలశ్రీనివాస మూర్తి ఈ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకి, మరికొందరికి ఇటీవలనే ప్రొఫెసర్‌గా ప్రమోషన్ ఇస్తూ నిపుణుల కమిటీ నిర్ణయించింది. అయితే వీరి ప్రమోషన్లను పాలకవర్గం ఆమోదించాలి. కానీ గత నెలలో జరిగిన ఈసీ వీటిని ఆమోదించలేదనే వార్తను పత్రికలో చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. అనంతరం యూనివర్సిటీకి వెళ్లటానికి ప్రయాణమై గుండెపోటుతో మరణించాడు. తెలంగాణ సమాజానికి లభించిన ఈ అరుదైన సాహిత్య పరిశోధకుడు అర్ధాంతరంగా నిష్క్రమించడానికి కారణం విద్యాశాఖ అధికారులా? వీసీనా? ఈ ప్రశ్నకు సమాధానం ఎవరు చెప్పాలి. బాలశ్రీనివాసమూర్తి ఒంటరి కుటుంబానికి ఆధారం ఎవరు? ఈ దుస్థితి ఒక్క తెలంగాణ యూనివర్సిటీలోనే లేదు. కొన్ని మినహాయింపులతో అన్ని విశ్వవిద్యాలయాలు అనేక సమస్యలను, సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఐఏఎస్ అధికారుల అవాంఛనీయ జోక్యం వలన విశ్వవిద్యాలయాలు తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోయి ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. గత పాలకులు ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యను సంక్షోభంలోకి నెట్టి, విద్యార్థులు అనివార్యంగా కార్పొరేట్ విద్య వైపు మొగ్గు చూపేలా ప్రభుత్వ విధానాల రూపకల్పన చేసారు. ఇవ్వాళ్టి సందర్భంలో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు సంక్షోభంలోకి ప్రవేశిస్తున్నాయంటే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు మార్గం సుగమమైనట్లేనని కొత్తగా చెప్పనక్కర్లేదు. కనుక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలోనైనా విద్యారంగం పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విజన్, మిషన్ ఉండేటట్లు సమాజం ఒత్తిడి చేయవల్సి ఉంది. చైతన్యం పొందిన తెలంగాణ పౌర సమాజం మౌనంగా ఉంటే తక్కువ కాలంలోనే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కనుమరుగుకాక తప్పదు. ఫలితంగా ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి ప్రవేశిస్తున్న మార్జినలైజడ్ సెక్షన్స్‌కు నాణ్యమైన విద్య దూరమవుతుందనే ఎరుక మనందరికీ ఉండాలి.

# ఇవేమి హత్యలు?

ఫిలిప్పీన్స్‌కు ఏడాది కిందటి దాకా అధ్యక్షుడిగా ఉన్న రొడ్రిగో దుతెర్తె మాదకద్రవ్యాల అదుపు పేరుతో ఎన్ని వేల మందిని హత్య చేయించాడో లెక్కలేదు. రుజువులు అక్కరలేదు, అనుమానితుడి ఆనవాళ్ల నిర్ధారణా అక్కరలేదు, చంపాలని అనిపిస్తే చాలు చంపేయడమే. అర్ధరాత్రుళ్లు మనీలా నగరంలో స్వయంగా గస్తీ తిరుగుతూ ఆయన కూడా డ్రగ్స్ దందాలలో తిరిగే కుర్రవాళ్లను చంపిపారేసేవాడు. అతను ఫిలిప్పీన్స్‌ను పాలించిన కాలం 2016 నుంచి 2022 దాకా. ప్రపంచమంతా ఇటువంటి జనరంజక నియంతలు, చట్టాలను ఖాతరు చేయని చండశాసనులు చెలరేగిపోతున్న కాలం. ఎంతటి అణచివేత చేసినా, ప్రజలు పాలకులకు జేజేలు కొట్టిన కాలం. ఆదిత్యనాథ్ యోగికి కూడా దుతెర్తె లాగా ప్రసిద్ధి పొందాలని ఉందేమో అనిపిస్తుంది. శ్రీరాముడిని తుపాకిరాముడిగా ఊహించుకోవడం తెలుగు సినిమాలకు సాధ్యపడుతుందేమో కానీ, రాజకీయ సామాజిక రంగాలలో అటువంటి కల్పన కూడా ప్రమాదకరమే! కానీ, సర్వసంగ పరిత్యాగి వలె కాషాయాంబరధారి అయిన యోగి పిస్టల్ పట్టుకుని కులాసాగా పోజిచ్చే వ్యంగ్య చిత్రాలు అనేకం వచ్చినా ఆయన ఆగ్రహించకపోగా, దానినొక ప్రశంస వలె ఆనందించారు. అభిరాముడిని, ఆనందరాముడిని ఆరు పలకల కండలతో భీకరబలశాలిగా చిత్రించే రోజులు వచ్చినప్పుడు, సాధువుల పాలనలో నిర్దాక్షిణ్యత పెరిగిపోవడాన్ని అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో మాఫియా, గూండా సంస్కృతి మీద యోగి యుద్ధం చేస్తున్నానంటున్నారు. ఈ ఆరేళ్ల పాలనలో వేలాది ఎన్‌కౌంటర్లు జరిగాయి. నూటాయాభై మందికి పైగా గ్యాంగ్‌స్టర్స్ ఈ ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. యోగి మొదటి హయాంలో, అంటే 2017 నుంచి 2022 మధ్యలో 41 మంది పోలీసు కస్టడీలోనే మరణించారు. చట్టాలను, నియమాలను ఖాతరు చేయకుండా తాననుకున్నదే న్యాయం అన్న రీతిలో యోగి వ్యవహరిస్తున్న తీరుకు దేశవ్యాప్తంగా అభిమానులున్నారు. ఎన్‌కౌంటర్ హత్యలు జరిగినప్పుడల్లా జయజయ ధ్వానాలు చేసేవారున్నారు. ఆయన కాఠిన్యమే దేశాన్ని భద్రంగా ఉంచుతుందని గట్టిగా నమ్మేవారున్నారు. గుజరాత్‌లో కూడా 2002 అనంతర పరిణామాలలో వరుసగా ఎన్‌కౌంటర్లు జరిగేవి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా నిందితులను తరలించుకువచ్చి గుజరాత్‌లోనే విచారణలు జరిపేవారు. పెద్ద పెద్ద కుట్రకేసులు రూపొందేవి. బహుశా, మోదీ అడుగుజాడల్లో, ఆయనను మించిన ఆచంట మల్లన్నవలె యోగి వ్యవహరిస్తున్నాడా? నియంతృత్వ జనరంజకత్వానికి గిరాకీ పెరుగుతున్నందున, లక్నో నుంచి ఢిల్లీ మరింత చేరువ అయినందున, యోగి ఆ మార్గంలో పయనిస్తున్నారా? బుధవారం నాడు లక్నోలో ఒక కేసు విచారణ కోసం జైలు నుంచి పోలీసు భద్రతతో వచ్చిన సంజీవ్ మహేశ్వరి అలియాస్ జీవా అనే ఒక నిందితుడిని, కోర్టు ఆవరణలోనే నల్లకోటు ధరించిన దుండగుడొకడు కాల్చి చంపాడు. ముక్తార్ అన్సారీ అనే రాజకీయ, మాఫియా నాయకుడి అనుచరుడు ఈ జీవా. అనేక హత్య కేసులలో ముద్దాయి. రెండు నెలల కిందట అతిఖ్ అహ్మద్‌ను, అతని సోదరుడిని పోలీసుల సంరక్షణలోనే పాత్రికేయులుగా అభినయించిన దుండగులు ఒక ఆస్పత్రిలో కాల్చేశారు. చనిపోయినవారి గురించి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే బాధపడి ఉంటారు. కానీ, ఈ ప్రక్రియల్లో దెబ్బతిన్న చట్టబద్ధ పాలన గురించి అందరం కలవరపడవలసి ఉన్నది. చనిపోయిందెవరన్నది కాదు ప్రశ్న, అంతటి భద్రతలో ఉన్న వ్యక్తి హత్యకు గురికావడం సమస్య- అని యుపి ప్రతిపక్ష నాయకుడు అఖిలేశ్ యాదవ్ అన్నది నిజం. నేరాలను అదుపుచేయడానికి నేరపూరిత విధానాలే అవసరమా? అన్నది ఆలోచించాలి. అహ్మద్ సోదరుల విషయంలో కానీ, సంజీవ్ జీవా విషయంలో కానీ ప్రభుత్వమే చాకచక్యంగా వారిని నిర్మూలించిందని, న్యాయప్రక్రియలోని లొసుగుల ఆధారంగా తప్పించుకుని తిరిగేవారికి ఇటువంటి మరణాలే జవాబు అని జనం నమ్ముతున్నారు. అది వ్యవస్థల మీద అపనమ్మకాన్ని, అధర్మ పద్ధతుల మీద ఆకర్షణను పెంచే పరిణామం. ఇది మన ప్రజాస్వామ్యానికి, చట్టబద్ధ పాలనా సూత్రానికి వ్యతిరేకం. దుష్ట శిక్షణ కోసం ఇటువంటి మార్గంలో వెళ్లవలసి వస్తున్నదని సమర్థించుకునే వారు, నిజంగా పక్షపాత రహితంగా నేరస్థులను ఎంపిక చేస్తున్నారా? కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్నవారిని, కొన్ని సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా పెట్టుకుంటున్నారన్న ఆరోపణలు వింటూనే ఉన్నాము. సమాజ్‌వాదీ పార్టీలో ఉన్న మాఫియా కూటములను కూడా నిర్మూలిస్తున్నారన్న విమర్శా ఉన్నది. మరి అధికార భారతీయ జనతాపార్టీకి అనుబంధంగా నేరచరితులే లేరా? యుపికే చెందిన నేరచరితుడైన ఎంపి బ్రిజ్ భూషణ్ విషయంలో కేంద్రప్రభుత్వం ఎందుకు రక్షణ కవచంగా నిలబడింది?

## తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైభవోపేతంగా ఊరూరా చెరువుల పండుగ..



తల్లాడ, జూన్ 9 (ప్రజా పాలన న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం రాత్రి వైభవపేతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేస్తూ ఆటలు ఆడి పాటలు పాడారు. గ్రామ సెంటర్ నుండి చెరువు వరకు బతుకమ్మలను ఎత్తుకొని మహిళలు, చిన్నారులు, పెద్దలు నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని చెరువు వద్దకు వెళ్లి ఊరూరా చెరువుల పండగను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, చెరువుల పూడిక లాంటి కార్యక్రమాలు చేపట్టి రైతులను అన్ని విధాల ఆదుకున్నారని తెలిపారు. అనంతరం గ్రామస్తులందరితో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు శెట్టిపల్లి లక్ష్మణరావు, విలాసాగరం రాములు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ తమ్మినేని పాపారావు, కళ్యాణపు కృష్ణయ్య, శివాలయం చైర్మన్ కళ్యాణ శ్రీనివాసరావు, మత్స్య సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మరబోయిన, అప్పారావు, శంకర్రావు, గ్రామంలో రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండోర్ గేమ్స్‌లో పాల్గొన్న డైరెక్టర్ వై.రాధాకృష్ణ..



తల్లాడ(ఖమ్మం), జూన్ 9 (ప్రజా పాలన న్యూస్): జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమంలో శుక్రవారం రఘునాద పాలెం,నాయకన్ గూడెం,కల్లూరు గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారులతో జీ-20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం యొక్క అవష్యాకతను తెలిపారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులకు ఇండోర్ గేమ్స్ కాంపిటీషన్ నిర్వహించారు . ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని యువతీ, యువకులు,పురుషులు,మహిళలందరు స్వయం శక్తి తో ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,రిసోర్స్ పర్సన్స్ ,రాజమణి, రజియా జాస్మిన్, కవిత,పర్వీన్,ఖైరున్నిసా బేగం నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 11న విశ్వేశ్వరయ్య భవన్ లో బీసీ డిక్లరేషన్ జాతీయ స్థాయి సమావేశం...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బీసీలకు రాజకీయ,ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో ప్రాధాన్యం ఇవ్వాలని,ఈ నెల 11 న ప్రొఫెసర్ మురళీ మనోహర్ అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ జాతీయ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు బీసీ డిక్లరేషన్ సమావేశ కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్ దేవళ్ళ సమ్మయ్య. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడిచినా బీసీ లకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బీసీ ల అభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని, జనాభా దామాషా ప్రకారం ఎవరు ఎంతమంది ఉన్నారో వారికి అంత శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. బీసీ ల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశంలో ఎజెండాను ప్రకటించనున్నట్లు, ఈ సమావేశానికి జస్టిస్ ఎం ఎన్ రావు, జస్టిస్ ఈశ్వరయ్య, జస్టిస్ చంద్ర కుమార్ లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి బీసీ మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, అంసోల్ లక్ష్మణ్,సతీష్,సురేష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు..: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం జూన్ తేది 9 ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు అన్నారు.సంక్షేమ సారధి, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్ లో నియోజకవర్గ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబరాల సభలో కలెక్టర్ హరీష్ తో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, ప్రతీ ఇంట్లో ఏదో ఒక సంక్షేమం అందుతుందని, ప్రతీ ఒక్క గడపకు కేసీఆర్ ప్రభుత్వ పథకం చేరుతుందని అన్నారు.నియోజకవర్గంలో ప్రతీ నెల 6,91,03,000 రూపాయల వివిధ రకాల పెన్షన్లు(వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత కార్మికుల మొదలైనవి) అందుతున్నాయని, గత తొమ్మిది సంవత్సరాలలో 452.52 కోట్ల రూపాయల పెన్షన్లు అందాయని అన్నారు.నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు కళ్యాణలక్ష్మీ - షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ది పొందారని అన్నారు.అనంతరంనియోజకవర్గానికి చెందిన 100మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ - షాది ముబారక్ చెక్కులు, 6మంది బీసీలకు కులవృత్తి సాయం చెక్కులు, ముగురి కి ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ స్కీమ్ చెక్కులు, ముగ్గురికి విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సాయంగా అంబెడ్కర్ ఓవర్ సిస్ స్కాలర్ షిప్ చెక్కులు(20లక్షల చొప్పున) మరియు ఆసరా పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చెంద్రయ్య, ఎంపిపిలు కృపేష్, నర్మదా, జడ్పిటీసీ జంగమ్మ, ఎమ్మార్వోలు, ఎంపిడిఓలు, భారీ ఎత్తున లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి**





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాలు కార్యక్రమాన్ని రామంతాపూర్ డివిజన్లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, 9 ఏళ్ల స్వరాష్ట్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు, వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల ఆర్థిక స్వవలంబన కల్పించే దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆసరా పెన్షన్ కార్డులు, కాప్రా, ఉప్పల్ మండలానికి చెందిన 414 కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు, బీసీ కుల వృత్తుల వారికి మొదటగా ఐదుగురు కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఇన్చార్జ్ నోడల్ ఆఫీసర్ , ఉప్పల్ డీసీ అరుణకుమారి, ఉప్పల్ మండల ఎమ్మార్వో గౌతమ్ కుమార్, ఉప్పల్ ఈఈ నాగేందర్, కార్పొరేటర్లు శాంతి సాయి జన శేఖర్, పన్నలా దేవేందర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్, ఉమెన్స్ చైల్డ్ వెల్ఫేర్ ఇంచార్జ్ సి పి డి ఓ స్వర్ణలత, మైనార్టీ వెల్ఫేర్ ఇంచార్జ్ సౌజన్య, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి తిరుపతయ్య, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ రవీందర్, ఎస్సీ వెల్ఫేర్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి వంశీ, సుధాకర్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ శ్రీనివాస్, రమాదేవి, ఎస్ డబ్ల్యూ డి ఈ చందన , శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్, కాప్రా రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆనంద్, ఉప్పల్ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ సుధా, రెవిన్యూ సిబ్బంది,టిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, మేకల ముత్యంరెడ్డి, కాటపల్లి రవీందర్ రెడ్డి, పల్లె నర్సింగరావు , ఎం.డి ముస్తాక్, వివిధ శాఖల అధికారులు, వివిధ సంక్షేమ సంఘాల లబ్ధిదారులు ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత బంధు ప్రకటించి ప్రభుత్వం పద్మశాలిలను ఆదుకోవాలి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): అత్యంత వెనుకబడిన వర్గాలైన పద్మశాలి లకు కూడా ప్రభుత్వం ఇస్తున్న వెనుకబడిన తరగతులకు లక్ష ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని, దళిత బంధు లాగ చేనేత బంధు ను తక్షణమే ప్రకటించి పద్మ శాలిలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అత్యధికంగా చేనేత రంగం పై ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారని, తెలంగాణ వ్యాప్తంగా 25 లక్షల మంది పద్మశాలి కులస్తులు నివసిస్తున్నారని,30 నియోజకవర్గాలలో గెలవగలిగే సామర్థ్యం పద్మశాలి కులస్తులకు ఉందన్నారు. చేనేత భీమా పథకం ద్వారా కేవలం 3 నుండి 5 శాతం మంది మాత్రమే లబ్ది పొందుతున్నారని, సహకార సంఘాలకు కూడా నిధులు అందక నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. చేనేత వృత్తి గురించి ముఖ్యమంత్రి కి స్పష్టమైన అవగాహన ఉందని, చేనేత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టాలని, పెట్టుబడి సహాయాన్ని అందించి చేనేత వారి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, కందగట్ల స్వామి, గుమ్మ రఘురామ్, వెంకన్న నేత,దుస్స యాదగిరి, బొమ్మ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే అతని అనుచరుల నుంచి న్యాయం చేయండి

**కూకట్పల్లికి చెందిన ఓ మహిళ ఆవేదన**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శేర్ లింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని అడ్వకేట్ శివ శంకర్ ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఉన్నా అరికెపూడి గాంధీ అనుచరులు పుష్యవతి పై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బాధితురాలు పుష్పవతి మాట్లాడుతూ సర్వే నెంబర్ 100 లో 1300 గజాల భూమిని కబ్జా చేశారని , కావాలని భూమి లాక్కోవడానికి చూస్తున్నారని ఆమె ఆరోపించారు ఇన్ని జరుగుతున్న కూకట్ పల్లి పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు, అన్ని విషయాలు తెలిసినా కూడా పోలీసులు వారిపై ఎటువంటి కేసు నమోదు చేయలేదన్నారు,స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు నవీన్ నాయుడు వచ్చిన మద్దతు దారులు కొట్టి దాడి చేసి ఒక సెల్ ఫోన్ లక్ష ఇరవై వేలు లాక్కొని వెళ్లారని,తనను అనునిత్యం వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన ఇద్దరు కుమార్తెలు విదేశాలలో ఉండగా తాను ఒంటరి గా ప్రగతి నగర్ లో నివాసం ఉంటున్నానని,తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. పౌర హక్కుల సంఘం నేత సిహెచ్ బాలకృష్ణ రావు మాట్లాడుతూ పౌర హక్కుల గురించి మాట్లాడడం జరుగుతుందని బాధితురాలు పుష్పవతికి చెందిన 1300 గజాల భూమిని వేరే వ్యక్తులు కబ్జా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ప్రభుత్వం స్పందించి అయినా ఈ విషయంపై న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు అడ్వకేట్ శివశంకర్,కోరారు. పౌర హక్కుల సంఘం నేత సిహెచ్ బాలకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సమస్త ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జెన్ నియామకం



మేడిపల్లి, జూన్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సమస్త ప్రధాన కార్యదర్శిగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్ జెన్ నియామకమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహెల్ ఆదేశాల మేరకు సంజయ్ జెన్ ను నియమించినందుకు హర్షం వ్యక్తం చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. సంజయ్ జెన్ తన నియామక పత్రాన్ని హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాగిడి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. సంజయ్ జైన్ ను రాగిడి లక్ష్మారెడ్డి అభినందిస్తూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ గజ్జల రాజు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాలకు ప్రజా సంఘాలకు భయపడి పోలీసులతో నిర్బంధిస్తున్న కె సి ఆర్



మంచిర్యాల టౌన్, జూన్ 09, ప్రజాపాలన : కేసీఆర్ మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా ప్రతి పక్షాలకు ప్రజా సంఘాల నాయకులను వేమనపల్లి మండలం నీల్వాయి పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి నిర్బంధిస్తున్న తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి ఒక నియంతలా వ్యవహరిస్తున్నడని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ చెన్నూరి సమ్మయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యన్నీ ఖుని చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కె సి ఆర్ నిరంకుశ ప్రభుత్వానికి వంతపాడుతూ మానవ హక్కులను హరించే విధంగా వ్యవసరిస్తున్న తెలంగాణ పోలీసులు నియంతృత్వ చర్యలను ప్రజలు గమనిస్తున్నారు భయంతో ప్రజా సంఘ నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఎన్నికల లో ప్రజలే బుద్ధి చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందస్తు అరెస్టు అయిన నాయకులు ఆదివాసుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భాగాల బానయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ బి జె పి మండల అధ్యక్షులు బైస మల్లేష్ మండల ఉపాధ్యక్షులు ఏటా మధుకర్ బ్లాక్ కాంగ్రెస్ ఉపద్యక్షులు ఇగురం జగన్ బి జె పి ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులు కుర్మా లస్మయ్య కాగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు అశోక్ మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి రమేష్ గొల్లపల్లి వెంకటేష్ ఆదివాసీ నాయకులు రౌతు వెంకన్న ఆలం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట బాధితులకు పరిహారం ఇచ్చేదెప్పుడు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు**



బోనకల్, జూన్ 09 ప్రజా పాలన ప్రతినిధి:సీఎం కేసీఆర్ మార్చి 23వ తేదీన మండల పర్యటనకు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించి అదే రోజు పంట నష్ట పరిహారం క్రిందా ఎకరాకు పదివేలు అందిస్తామని దానికి సంబంధించి జిఓ ని కూడా విడుదల చేస్తున్నట్లు ఉకదంపుడు మాటలు చెప్పి సుమారు నేటికీ 79 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ఖాతాలో పైసా జమ అయినట్లు ఎక్కడా కూడా కనిపించలేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు బీఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. గంటలోనే పరిహారం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు కేసీఆర్ ప్రకటించిన పరిహారం అందకపోవడంతో మండల రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులని తప్పకుండా ఆదుకుంటామని చెప్పి వెళ్లి ఇప్పటివరకు ఎందుకూ అదించంలేదో ఈ జిల్లా మంత్రి,జిల్లా చైర్మన్ ఎందుకు తమ అధినేత కేసీఆర్ ని అడగడం లేదో రైతులకు సమాధానం చెప్పాలని కోరారు. ఎప్పటికప్పుడు రైతులను నిండా ముంచేస్తూ అసత్యపు హామీలు మోసపూరిత ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుతున్నారే తప్ప రైతును ఈ తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. దశాబ్ద ఉత్సవాల పేరిట ప్రజాదనం వృధా చేసే కన్నా రైతులకు నష్టపరిహారం అందిస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రి జిల్లా చైర్మన్ తక్షణమే స్పందించి ప్రకటించిన పంట నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కల్తీ వస్తువుల నుండి ప్రజలను కాపాడాలి...!

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ కామ్రేడ్
- జే ఎస్ ఆర్ నేతాజీ బహిరంగ లేఖ
- ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న దొంగ వ్యాపారాల దందాపై కఠిన చర్యలు చేపట్టాలి
- ప్రజా బంధువు జైబోరన్నగారి సుభాషన్న విజ్ఞప్తి



మనదేశంలో అనేక పట్టణాల నుండి మొదలుకొని సాధారణ పల్లెల వరకు పుట్టగొడుగుల్లాగా వెలసిన... హొటళ్లలో నోరూరించే వంటకాలు, కళ్లు చెదిరే రంగుల్లో రకరకాల మిఠాయిలు.. హొటళ్లలో నచ్చినవన్నీ ఆరగించి రోడ్డుపై అలా తిరుగుదామని వెళితే– ఎటు చూసినా నిగనిగలాడే పండ్లు, తాజాదనం ఉట్టిపడేలా కూరగాయలు.. షాపింగ్ మాల్కు వెళితే– ఆకట్టుకునే ప్యాకెట్లలో రెడీమేడ్ ఫుడ్, కొనితీరాలనిపించేలా ఐస్క్రీములు, శీతల పానీయాలు.. పిల్లలు మారాం చేస్తున్నారనో, ఇంటికి అవసరమనో నచ్చినవన్నీ కొని ఇంటికి తీసుకెళ్లి తిన్న తర్వాత– ఇక అందరికీ అనారోగ్య సమస్యలే.. ఎదురవుతున్నాయని కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ ప్రజా ఉద్యమాల శ్రేయోభిలాషి కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.మనదేశంలో కల్తీ సమస్య అనేది ఒక్క నా... నీ... కుటుంబం ఎదుర్కొన్న చేదు అనుభవమే కాదు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తించలేక అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారనీ... జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందుల పాలవుతున్నారనీ సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ బాధితుల బంధువు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేశారు..ఉదయాన్నే లేచి చక్కగా స్నానం చేసి ముఖానికి ఫేమ్ రాసుకుంటున్నారా? అయితే, ఒక్క క్షణం నిదానంగా ఆలోచించండి. మీరు వాడే క్రీమ్ అసలైనదో నకిలీదో నిర్ధారించుకోండి. ఎందుకంటే– సౌందర్య పోషణకు వాడే ప్రముఖ ఫేస్ క్రీమ్లకు సంబంధించి నకిలీల దందా మార్కెట్లో నిరాటంకంగా సాగుతోందనీ.... ముంబైలో తయారై దేశవ్యాప్తంగా దుకాణాల్లో అమ్ముడవుతున్న నకిలీ ఫేస్‌ఓమ్లను గుర్తించడం కష్టసాధ్యమేనని ప్రజాతంత్ర వాది కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న తెలిపారు.నిగనిగలాడుతూ, చూడగానే కొనాలనిపించే 'కేసరి పప్పు'ను ఎక్కడబడితే అక్కడ విక్రయిస్తున్నారు. కందిపప్పులా కనిపించే 'కేసరి పప్పు' విక్రయాలను 1961లోనే కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఆరోగ్యానికి చేటు తెచ్చే కేసరి పప్పును నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. పల్లెలు, నగరాలనే తేడా లేకుండా దీన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఒకప్పుడు పశువులకు దాణాగా ఉపయోగించే కేసరి పప్పులో హానికారక రసాయనాలెన్నో ఉన్నాయనీ ప్రజా నేస్తం సుభాషన్న పేర్కొన్నారు.ఇప్పుడు పప్పులు ఖరీదైనవే కాదు.. ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా పరిణమించాయి. ఎంత డబ్బు పోసినా నాణ్యమైన పప్పులు లభించని పరిస్థితి నెలకొందనీ.. పప్పులు, పండ్లు, కూరలే కాదు. ఇప్పుడు మార్కెట్లో కల్తీకాని సరకులే కనిపించడం లేదనీ... నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, శీతల పానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు.. ఇలా ఏది చూసినా కల్తీమయమే. కల్తీలు, నకిలీల నివారణకు పలు ప్రభుత్వ శాఖలున్నా నామమాత్రంగా కేసులు పెట్టడం తప్ప అక్రమ వ్యాపారాలకు తెరపడడం లేదనీ సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి సుభాషన్న బాధపడ్డారు .తూనికలు–కొలతలు, పౌరసరఫరాలు, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్, పోలీసు, వాణిజ్యపన్నుల శాఖ.. ఇలా ఎన్నెన్నో ప్రభుత్వ విభాగాలు ఉన్నా కల్తీలపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తున్న దాఖలాలు లేవనీ... హైదరాబాద్లోని ఒక్క బేగం బజార్ లోనే ప్రతి రోజూ సుమారు వంద కోట్ల రూపాయల మేరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయనీ... ఇక్కడ హొల్సేల్, రిటైల్ వ్యాపారులు 1000 వెయ్యి మంది వరకూ ఉన్నారు. 'జీరో బిజినెస్' చేస్తూ కొందరు వ్యాపారులు అక్కమ్మ పద్ధతిలో కోట్లాది రూపాయలు ప్రచాదనమును లూటీ చేస్తున్నారని బాధితుల బంధువు కామ్రేడ్ జె .ఎస్ .ఆర్ .ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం పట్ల బాధ్యత , ప్రేమ కలిగిన నాలాంటి ఎంతోమంది సామాజిక కార్యకర్తలు ఉద్యమాలు చేపడుతున్న అక్రమార్కులను నియంత్రించే వారే కనపడరనీ ప్రజాస్వామిక వాది జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాసేపు కన్నీరు పెట్టుకున్నారు.

**వ్యాపారవేత్తలకు లాభం.. వినియోగదారులకు రోగం..**

ఎంత సంపాదించినా ఖర్చు విషయంలో ఆహార పదార్థాలకే మనం అధిక ప్రాధాన్యం ఇస్తాం. తిండి విషయంలో రాజీ పడితే బతుకుబండి సాగదు గనుక నాణ్యమైన పండ్లు, కూరలు, పప్పులు, నూనెలు, బియ్యం, ఇతర పదార్థాలు కొనాలని అందరూ భావిస్తారు. ఈ భావనే కల్తీ వ్యాపారులకు బలంగా మారుతోందనీ... అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారనీ.... నాలాంటి సాధారణ ప్రజలే కాదు, చదువుకున్నవారు సైతం ఆహార పదార్థాల్లో కల్తీ జరిగిన విషయాన్ని గుర్తించలేకపోతున్నారనీ...ఒకప్పుడు మా మిడి పండ్లను మగ్గించేందుకు మాత్రమే కార్బయిడ్ వంటి విషపూరిత రసాయనాలు వినియోగించేవారు. ఇప్పుడు అన్ని రకాల పండ్లను రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారనీ.. వినియోగదారుల సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా పోరాడుతున్న ప్రజా పోరాటాల యోధుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.. దీంతో ఏ పండ్లను కొనాలన్నా జనం భయపడే పరిస్థితి నెలకొందనీ..దీర్ఘకాలంగా కల్తీ ఆహార పదార్థాలను తినడం,పానీయాలను సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. కల్తీ ఆహార పదార్థాలు, పండ్లను తినడం వల్ల క్యాన్సర్లు, ఉదరకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లల్లో ఎదుగుదల లోపించడం, వృద్ధుల్లో నిద్రలేమి, అలసట వంటి అనారోగ్యాలు అనివార్యమవుతాయనీ... జీవన ప్రమాణాలపై కూడా కల్తీ ప్రభావం పడుతుందని సైంటిస్టులు ,డాక్టర్లు హెచ్చరిస్తూనే ఉన్నారు. జంతు కళేబరాలతో వంటనూనెలు, యూరియా వంటి రసాయనాలతో పాలు, హానికారక పదార్థాలతో నెయ్యి, కృత్రిమంగా మగ్గబెట్టిన పండ్లు.. ఇలా కల్తీ సర్వాంతర్యామి అయిపోయిందనీ ప్రజా బంధువు కామ్రేడ్ జే ఎస్ ఆర్ నేతాజీ దుఃఖించారు. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లోని బేగం బజార్లో ఓ వ్యాపారిని అరెస్టు చేసి 20,700 కిలోల నాసిరకం పప్పులను స్వాధీనం చేసుకోవడం, విజయవాడ పరిసరాల్లో 14 డెయిరీలపై అధికారులు ఆకస్మిక దాడులు జరిపి భారీ స్థాయిలో కల్తీ నెయ్యిని కనుగొని సంబంధిత యజమానులకు 27 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ లైసెన్సును రద్దు చేయడాన్ని చూస్తుంటే– ఆహార పదార్థాల్లో కల్తీ ఎంత జోరుగా సాగుతోందో అవగతమవుతుందనీ.. మరోవైపు న్యాయస్థానాలు ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొందనీ.. కాల్షియం కార్బైడ్ను వినియోగించి పండ్లను కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్లోని తెలుగురాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు రెండు నెలల క్రితం ఆదేశించినా సంబంధిత అధికారుల స్పందన అంతంత మాత్రంగానే ఉందనీ ప్రజాతంత్ర వాది కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న ఆ వేదన వ్యక్తం చేశారు. 'కల్తీ వ్యాపారులు ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరం' అని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసినా, కల్తీ నిరోధానికి ప్రభుత్వ శాఖలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న దాఖలాలు లేవనీ... నషాళానికి అంటే మసాలా..వంటల్లో ఘాటైన వాసన కోసం, మంచి రుచి కోసం మిరియాలు, గసగసాలు, జీలకర్ర, పసుపు, లవంగాలు, యాలకులు, ఇతర సుగంధ ద్రవ్యాలను వాడుతుంటాం. వీటిలో కల్తీ జరుగుతున్నా కనిపెట్టలేని పరిస్థితి నెలకొంది. ఎండబెట్టిన బొప్పాయి విత్తనాలను మిరియాల్లోను, జీలకర్రలో 'సోంపు'నుకలుపుతున్నారనీ... బొప్పాయి గింజలు మిరియాల్లా కనిపించేందుకు బ్లాక్ ఆక్సైడ్ను కలిపి ఎండలో ఆరబెడతారనీ... పసుపులో తవుడు, టీ పొడిలో రంపపు పొట్టు, కారంలో చౌకరకం పౌడర్లు కలుపుతున్నారనీ.. కల్తీ మసాలా దినుసులను విక్రయించేందుకు నగరాల్లో అయితే కొందరు అక్రమార్కులు భారీ గౌడౌన్లను నడుపుతున్నారనీ.... పెద్ద సంఖ్యలో కూలీలను పెట్టుకుని కల్తీ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకుంటున్నారనీ ప్రజా బంధువు జెఎస్ఆర్ తెలిపారు.... ఢిల్లీ వంటి ప్రాంతాల నుంచి తక్కువ ధరకు యాలకులు, జీలకర్ర, సోంపు, గసగసాలను దిగుమతి చేసుకుంటారు. వీటిలో కలిపేందుకు గోధుమ రవ్వ, మైదాపిండి, జిగురు, రెడ్ బ్లాక్ యాక్సైడ్, పెయింట్స్, ఇతర రసాయనాలను స్థానికంగా కొనుగోలు చేస్తారు. కర్నాటక, ఉత్తర ప్రదేశ్ నుంచి బొప్పాయి విత్తనాలు, రంగులు తెప్పిస్తుంటారు. కల్తీ మసాలాల తయారీకి పిండిమరలు, కంకర మిషన్ తరహాలో పలు యంత్రాలను ఉపయోగిస్తారు. గసగసాల్లో గోధుమ రవ్వ, మిరియాల్లో బొప్పాయి గింజలు బాగా కలిసిపోయేలా యంత్రాలను వాడతారు. మంచి గిరాకీ ఉంటుంది గనుక యాలకులు, మిరియాలు, గసగసాలు, జీలకర్రకు సంబంధించి భారీగా కల్తీ జరుగుతోంది. వీటి విక్రయాల్లో లాభాలు కూడా కళ్లు చెదిరేలా ఉంటాయి. ఢిల్లీ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెప్పించే యాలకులను నీళ్లలో నానబెట్టి, అవి బాగా ఉబ్బాక ఎండలో ఆరబెడతారు. కంటికి ఇంపుగా కనబడేలా వాటికి జిగురు పూస్తారు. అలాగే, తక్కువ ధరకు తెచ్చిన జీలకర్రలో 'సోంపు', మైదాపిండి కలుపుతుంటారు. మైదా వల్ల మరీ తెల్లదనం ఎక్కువైందని అనిపిస్తే నల్లగా కనిపించేందుకు పెయింట్ కలుపుతారు. ఎండలో ఆరబెట్టాక ఈ జీలకర్రలో పెయింట్ కలిసిందని గుర్తించడం చాలా కష్టంగా ఉంటుందని వినియోగదారుల సంక్షేమ వాది కమ్యూనిస్టు విప్లవకారుడు జెఎస్ఆర్ నేతాజీ అన్నారు.గసగసాల్లో గోధుమరవ్వ కలిపాక, తెలుపుదనం కోసం పెయింట్ కలిపి ఆరబెడతారు. సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన ధరలను చూసి అవి కల్తీవో, నికార్సయినవో గుర్తుపట్టే వీలుంది. మార్కెట్లో మసాలా దినుసుల ధరలు, కల్తీ దినుసుల ధరలకు చాలా వ్యత్యాసం ఉంటోంది. నాణ్యమైన మిరియాల ధర కిలోకు 800 రూపాయలుంటే, కల్తీ మిరియాల ధర450 రూపాయలుంటుంది. అసలైన యాలకుల ధర కిలోకు 800 నుంచి 1200. వరకూ ఉంటే, నాసిరకం యాలకులు 450 రూపాయలకే దొరుకుతాయి. గసగసాలు మంచివి కిలో 600 రూపాయలకు, నకిలీవైతే 300 రూపాయలకు లభిస్తాయి. మంచి జీలకర్ర కిలో ధర 250 ఉంటే నకిలీ సరకు ధర 100 రూపాయలుగా ఉంటోంది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతయ్యే నాసిరకం సరకులపై తగినంత నిఘా ఉంచితే కల్తీ దందా కొంతవరకూ తగ్గే అవకాశం ఉన్నా, సంబంధిత అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదన్నది కాదనలేని కఠోర వాస్తవం అని అభ్యుదయవాది జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజనేతాజీ జెఎస్ఆర్ తెలిపారు.ఢిల్లీతో పాటు కొన్ని ఉత్తరాది రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన వ్యాపార కేంద్రాలకు నాసిరకం సుగంధ ద్రవ్యాలు భారీగా దిగుమతి అవుతున్నట్లు తెలిసినా, అడపా దడపా కేసులు పెట్టడం తప్ప అక్రమ వ్యాపారాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించడం లేదనీ.. ఇక, మిరియాలు ఆకర్షణీయంగా కనపడేలా వాటిపై హానికారక నూనెలను 'స్ప్రే' చేస్తుంటారు. ఈ నూనెల వల్ల క్యాన్సర్లకు లోనయ్యే అవకాశాలు ఎక్కువని వైద్యనిపుణులు ఆందోళన చెందుతున్నారనీ.. జెఎస్ఆర్ పేర్కొన్నారు. కల్తీ సుగంధ ద్రవ్యాలు హొల్సేల్ మార్కెట్లలో ప్రతిరోజూ వందలు, వేల కిలోల్లో అమ్ముడవుతాయి. మార్కెట్ నుంచి కిరాణా దుకాణాలకు, అటు నుంచి ఇళ్లకు, హొటళ్లకు ఇవి చేరుకుంటాయి.

**కార్బైడ్ కలర్ జిగురు ప్లేటులో విషం!**

'మెరిసేదంతా బంగారం కానట్లే' నిగనిగలాడుతూ నోరూరించే పండ్లన్నీ తినడానికి పనికిరావని ప్రజలు గమనించాల్సిన రోజులివి. రసాయనాలతో మామిడి పండ్లను రాత్రికి రాత్రి కృత్రిమంగా మగ్గపెడుతున్నారని తెలిసి కొన్నేళ్లుగా జనం వాటికి జోలికి వెళ్లడం తగ్గించుకున్నారు. అయితే, ఇప్పుడు అన్ని రకాల పండ్లను, కూరగాయలను కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో తెల్లారేసరికి మగ్గబెడుతూ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఆపిల్, పుచ్చకాయలు, అరటి, సపోటా, ఆరంజ్.. ఇలా అన్ని రకాల పండ్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు కార్బైడ్తో పాటు పలురకాల రంగులు, జిగురు యథేచ్ఛగా వాడుతున్నారు. ఈ పండ్లు పైకి నిగనిగలాడుతున్నా– లోపల అంతాపచ్చిపచ్చిగా ఉంటుంది. రుచి సంగతిదేవుడెరుగు..! విషపూరిత రసాయనాల ప్రభావంతో మన ఆరోగ్య వ్యవస్థ దెబ్బతినడం ఖాయం... అని కార్మిక కర్షక శ్రమజీవుల శ్రేయోభిలాషి జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముంబై వంటి మహా నగరాల్లో డజను మామిడి పండ్ల ధర 400 రూపాయలుంటే... కిలో మామిడి జ్యూస్ కే వలం అరవై రూపాయలకు విక్రయిస్తున్నారంటే నమ్మడం కష్టమే. అంటే మామిడి జ్యూస్లో ఎంత మేరకు కల్తీ జరుగుతోందో ఇట్టే ఊహించవచ్చు. ఇలాంటి నాసికరం జ్యూస్ తాగడం వల్ల కడుపునొప్పి, కాలేయ సమస్యలు, జీర్ణవ్యవస్థకు ఆటంకం వంటివి తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండ్లపై వాడే రసాయనాల ఫలితంగా తలనొప్పి, నిద్రలేమి, బద్ధకం, కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయి. పలురకాల పండ్లే కాదు, టమాటా, క్యారట్ వంటి కూరగాయాలూ రసాయనాల బారిన పడుతున్నాయి. నిత్యావసర సరకులే కాదు... 'ఆరోగ్యానికి హానికరం' అని ప్రభుత్వం ప్రకటించిన పాన్ మసాలాలు, గుట్కాల్లో అయితే కల్తీకి అంతూపొంతూ లేదనీ సంఘసంస్కర్త హేతువాది. జే సార్ నేతాజీ బాదను వ్యక్తం చేశారు.

**ఇదో అంటువ్యాధి..**

పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరకులు,సుగంధ ద్రవ్యాలు, సౌందర్య ఉత్పత్తులు.. ఇలా 'కల్తీ భూతం' అడుగుపెట్టని రంగం లేదు. నేడు ఇది దేశవ్యాప్తంగా భయంకరమైన అంటువ్యాధిలా విస్తరించిందనీ.. విప్లవకారుడు కామ్రేడ్

జై బోరన్న గారి నేతాజీ సుభాషన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ప్రజలు అనునిత్యం తప్పనిసరిగా వాడే బియ్యం, గోధుమలు, నూనెలు, పాలు, మిర్చి, పసుపు, ప్యాకేజీ ఫుడ్, శీతల పానీయాలు, మినరల్ వాటర్.. ఇలా అన్నీ కల్తీమయం కావడంతో తనలాంటి సామాన్య గొర్రెలు మేకలు మేపుకునే వ్యవసాయ కూలి కుటుంబం నుంచి మొదలుకొని అన్ని రంగాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారనీ బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార స్వప్నికులు కామ్రేడ్ జే ఎస్ ఆర్ నేతాజీ అభిప్రాయపడ్డారు... ఏది ఎలా కల్తీ అవుతుందో ప్రజలు తెలుసుకోలేని అయోమయ పరిస్థితి రాజ్యమేలుతోంది. పండ్లు, ఆహార పదార్థాలు, తినుబండారాల్లో నాణ్యతను పరీక్షించేందుకు దేశవ్యాప్తంగా లేబొరెటరీలు ఉన్నా, నామమాత్రంగా 'శాంపిల్స్' సేకరించి మొక్కుబడిగా కేసులు పెట్టడం తప్ప కఠిన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అధికారుల అవినీతి, రాజకీయ నాయకుల అండదండలు, కేసుల విచారణలో జాప్యం వంటి కారణాలతో 'కల్తీ దందా' నిరాటంకంగానే కొనసాగుతోంది. ఏటా 2.2 మిలియన్ల మంది మృతి.. కల్తీ ఆహార పదార్థాల వల్ల రోగాల బారినపడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా 2.2మిలియన్ల మంది మరణిస్తున్నారని, వీరిలో చిన్నపిల్లల సంఖ్య అధికంగా ఉంటోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఓ) ఇదివరకే తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేసిందనీ ప్రజా నేస్తం కామ్రేడ్ జె ఎస్ ఆర్ గుర్తు చేశారు. క్షేమకరం కాని ఆహార పదార్థాలతో పలురకాల బ్యాక్టీరియా, వైరస్లు, పరాన్నజీవులు, విషపూరిత రసాయనాలు మన శరీరాల్లోకి చేరుతున్నాయి. కల్తీ ఆహారం ఫలితంగా డయేరియా, క్యానర్లు వంటి 200 రకాల వ్యాధులు విజృంచడంతో ప్రజారోగ్య వ్యవస్థ దారుణంగా దెబ్బతింటోంది. వైరస్లు, రసాయనాల ప్రభావం లేని విధంగా నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా ఈ ఏడాది 'ఆహార భద్రత' నినాదాన్ని పాటించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. ఈ లక్ష్యం నెరవేరేలా ప్రభుత్వాలు, పౌర సమాజాలు, స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని డబ్ల్యుహెచీ సూచించింది. ఆహార పదార్థాల ఉత్పత్తి, నిల్వ, సరఫరా, విక్రయం అనే విషయాలు అత్యంత కీలకమైనవని, ఏ స్థాయిలోనూ కల్తీకి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటే ప్రజారోగ్య వ్యవస్థకు విఘాతం కలగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు కొన్ని సూచనలు చేశారు.రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకమందుల ప్రభావం లేకుండావ్యవసాయోత్పత్తులను విక్రయించాలి. ప్యాకేజీ ఫుడ్ తయారీ, నిల్వలో ప్రమాణాలు పాటించాలి. వినియోగదారులు కూడా వీటి పట్ల అవగాహన కలిగి ఉండాలి. శుభ్రత, నాణ్యత ప్రాతిపదికగా ఆహార పదార్థాలను కొనుగోలు చేయాలి.ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలిపితే అయ్యో...కల్తీ జరిగిందని వాపోయేవారు. ఇప్పుడు పాలల్లో నీళ్లకు బదులు ప్రమాదకర రసాయనాలు కలుపుతున్నారు. సింథటిక్ పాలు అలాంటివే. కనుక వినియోగదారులు జాగ్రత్తగా లేకపోతే మోసపోవడం, రోగాలపాలవడం ఖాయం. మోసగించేవాళ్లు ఎప్పుడూ ఉంటారు. మోసపోకుండా ఉండటం వినియోగదారుడి తెలివిపై ఆధారపడి ఉంటుంది. అప్పుడే మీ ఇంట కల్తీకల్లోలం రేపదనీ ప్రజలపై విపరీతమైన అభిమానంతో ప్రజా సంక్షేమం గురించి నిరంతరం తపన పడుతున్న ప్రజాబంధువు కామ్రేడ్ జైబోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.

**కల్తీ ఇలా.. కనిపెట్టేది ఎలా..?**

కలియుగంలో కల్తీలేని పదార్థాలు దొరకడం కష్టం. వినియోగదారుడే తెలివిగా వ్యవహరించి కల్తీలేని సరుకులు కొనుక్కోవాలి. మనం తినే ఆహారం కల్తీ వస్తువులతో తయారైనదైతే చేజేతులా మన ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నవాళ్లమవుతాం. అందుకే మనం నిత్యం వాడే పదార్థాల్లో సాధారణంగా కల్తీ ఎలా జరుగుతోందో, వాటివల్ల కలిగే నష్టాలేమిటో, వాటిని కనిపెట్టడం ఎలాగో తెలుసుకోవాలనీ ప్రజలకు ప్రజా సంఘాలకు ప్రజాతంత్ర ఉద్యమకారుడు కమ్యూనిస్టు విప్లవకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేడు రాసిన బహిరంగ లేఖలో విజ్ఞప్తి చేశారు.ఇదిగో.. ఇక్కడ చదవండి ప్రజాబంధువు కామ్రేడ్ జే ఎస్ ఆర్ గారు ఎంతగానో కష్టపడి మీ దృష్టికి తీసుకు వస్తున్న కొన్ని విశేషాలు...

**పాలు** డిటర్జెండ్ పౌడర్, యూరియా, సింథటిక్ మిల్క్ తో కల్తీ చేస్తారు.కొద్దిపాలలో అంతే మొత్తం నీళ్లు కలిపితేడిటర్జంట్ కలిపిన విషయం తెలిసిపోతుంది. పాలను వెచ్చపెడితే పసుపు వర్ణంలోకి మారినా, తాగినప్పుడు చేదుగా ఉన్నా అవి సింథటిక్ పాల కల్తీ జరిగినవని తెలుసుకోవచ్చు.కల్తీపాలు తాగితే జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. కేన్సరుకు దారితీయొచ్చు.

**తేనె**

పంచదార, బెల్లం పాకం కలిపి కల్తీ చేస్తారు. పట్టుపీలికపై తేనె వేస్తే అంటుకోకుండా జారిపోతే అది అసలు తేనె. అంటుకుంటే అది కల్తీ జరిగినట్టే. తేనెలో ముంచిన అగ్గిపుల్లను వెలిగిస్తే వెంటనే మండితే అది అసలు తేనె. కల్తీది అయితే ఆ పుల్ల వెలగదు లేదా చిన్నచిన్న శబ్దాలతో ఆరి వెలుగుతుంది. అజీర్తి సమస్య రావొచ్చు. గ్లూకోజ్ పరిమాణం అమాంతం పెరిగి మధుమేహ బాధితులకు సమస్యగా మారుతుంది. పిల్లలు, కుర్రకారు ఎక్కువగా ఇష్టపడే ఐస్క్రీమ్ లోనూ కల్తీ జరుగుతోంది. వాషింగ్ పౌడర్ను ఇందులో కల్తీచేస్తూంటారు. అనుమానం వస్తే కొద్దిగా ఐస్క్రీమ్ పై నిమ్మరసం పిండండి. నురగ, బుడగలు వస్తే అది కల్తీ జరిగినట్టే. కల్తీ ఐస్క్రీమ్లు తింటే ఉదర, కాలేయ లి సంబంధిత సమస్యలు వస్తాయి. చక్కటి రంగుకోసం బొగ్గు, తారుతో కూడిన రంగులు వాడతారు. తెల్లటి బ్లాటింగ్ పేపర్పై టీపొడి జల్లి ఐదు నిమిషాల తరువాత చూస్తే వాటిపై రంగు మచ్చలు ఏర్పడితే అది కల్తీ జరిగినట్లే. లి నిషేధిత రంగులు వాడిన పొడిని ఉపయోగిస్తే కేన్సర్ రావొచ్చు. ఉప్పులోనూ...సాధారణ ఉప్పులో సుద్దపొడి, అయొడైజ్డ్ ఉప్పులో సాధారణ ఉప్పు కల్తీ చేస్తారు.ఉప్పు కలిపిన నీళ్లను వేడిచేస్తే సుద్దపొడి పైకి తేలిపోతుంది. బంగాళదుంప ముక్కపై అయొడైజ్డ్ ఉప్పు జల్లి, కొద్దిగా నిమ్మరసం కలిపి వేచిచూడాలి. ఆ దుంపపై నీలిమచ్చలు ఏర్పడితే అది కల్తీ జరగనట్లు లెక్క. 'అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. తళతళ మెరుస్తూ కన్పిస్తే– ఆ యాపిల్ పళ్లకు మైన పూశారని అర్థం. సహజ సిద్ధంగా పండిన యాపిల్స్ దోరగా ఉంటాయి తప్ప ఎలాంటి మెరుపు ఉండదు.పండును నిశితంగా పరిశీలిస్తే మైనం పూత తెలిసిపోతుంది. తొక్కతీసే ప్రయత్నం చేస్తే మరీ స్పష్టంగా రూఢీ అవుతుంది.'వాక్స్ పూసిన యాపిల్స్ తింటే జీర్ణవ్యవస్థ లిదెబ్బతిని అల్సర్లు ఏర్పడతాయి. ఎసిడిటీసమస్య వస్తుంది.

**నల్ల మిరియాలు**: ఎండబెట్టిన బొప్పాయి గింజలు కలుపుతారు.డిస్టిల్డ్వాటర్లో గింజలు వేస్తే కొద్దిసేపటికిబొప్పాయి గింజలు పైకి తేలుతాయి. మిరియాలు అడుగుకు చేరతాయి.కాలేయ, ఉదర సంబంధ వ్యాధులు వస్తాయి.

**అరటి, మామిడి** వీటిని మగ్గబెట్టి పండేలా చేయడానికి కాల్షియం కార్బైడ్ వాడతారు. అరటిపండు పచ్చగా ఉన్నా మొదట్లో ఉండే తొడిమె పసిమి ఛాయతో కాకుండా ఆకుపచ్చగా ఉంటే అది సహజ సిద్ధంగా పండినది కాదని అర్థం. మామిడి అయితే పండు అంతా ఒకేరంగులా ఉన్నా, ఉపరితలంపై ఆకుపచ్చటి మచ్చలు మిగిలినా అవి కృత్రిమంగా పండించినవని తెలుసుకోవచ్చు. ఇలాంటి పళ్లు తింటే జీర్ణవ్యవస్థ దెబ్బతిని,కేన్సరు రావచ్చు.మిర్చిపొడిలి మరీ ఎర్రగా, పొడిపొడిగా ఉంటే కల్తీ జరిగిందని అనుమానించవచ్చు. సాధారణంగా కర్రపొట్టు, నిషేధిత రంగు, ఇటుకల పొడి కలిపి మోసం చేస్తూంటారు. మిర్చిపొడిని కొంత తీసి నీళ్లలోవేస్తే ఇటుకల పొడి నీటి అడుగుల చేరుతుంది. రంగు వదిలిపోతుంది. అసలు కారం నీళ్లపై తేలుతుంది. కల్తీ కారప్పొడి తింటే దృష్టిదోషాలు, జీర్ణవ్యవస్థ దెబ్బతినడటం, శ్వాసకోశ వ్యాధులు వస్తాయి.

**కూరగాయలు** కూరగాయలు నిగనిగలాడుతూ కాకర, బెండ, పచ్చిమిర్చి వంటి ఆకుపచ్చటి కన్పించేందుకు కొన్ని నిషేధిత రంగులు వాడతారు. అనుమానం వస్తే వాటి ముక్కలను తెల్లటి బ్లాటింగ్ పేపర్పై వేసి చూస్తే రంగుల మచ్చలు ఏర్పడితే మోసం జరిగినట్లే. ప్రాసెస్డ్ ఫుడ్ టిన్లు, ప్యాకింగ్లలో నిల్వ ఉంచి అమ్మే పదార్థాలలో వాడే కొన్ని రసాయనాలు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. బ్రెడ్, పాస్తా, చేపలు, కేకులు, కుకీలు, మాంసాహార ఉత్పత్తులు నిల్వ చేయడానికి అధికమొత్తంలో సోడియం బెంజోట్, ఫాస్ఫరిక్ యాసిడ్, బోరిక్ యాసిడ్, కాల్షియం, పొటాషియం, సోడియం సాల్ట్స్ వాడతారు. లి కిడ్నీలు, ఊపిరితిత్తులు, వెన్నముక, వృషణాలు, హృదయ సంబంధ వ్యాధులు రావొచ్చు. కిడ్నీ, బిపి, మధుమేహ రోగులు వీటికి దూరంగా ఉండాలనీ ప్రజా బంధువు వినియోగదారుల శ్రేయోభిలాషి విప్లవకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజా నేతాజీ( జె. ఎస్ .ఆర్. గారు) సమస్త ప్రజానీకానికి రాసిన బహిరంగ లేఖలో విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు మనదేశంలో కొనసాగుతున్న కల్తీ వ్యాపార ముఠాల ఆగడాలపై యుద్ధం ప్రకటించాలని ప్రజలు మంచి హారపదార్థాలను కల్తీ లేని వస్తువులను మార్కెట్లో సులభంగా కొనుక్కోవడం కోసం ప్రభుత్వాలపై ప్రజాస్వామిక పోరాటాలను ఎక్కుపెట్టాలని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ నిరంతరం ప్రజల కోసం తపనపడే ప్రజాతంత్ర ఉద్యమకారుడు కామ్రేడ్ జై బోరన్న గారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 9848540078 ప్రజా ఉద్యమ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నితీశ్ ప్రయత్నాలకు ఆదిలోనే హంసపాదు

సార్వత్రిక ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. వరుసగా మూడోసారి అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని.. బీజేపీ గద్దె దిగడం ఖాయమని అమెరికా పర్యటనలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తంచేశారు. బీజేపీని ఇంటికి సాగనంపే సత్తా ప్రతిపక్ష కూటమికి ఉందన్న ఆయన.. దీనికి సంబంధించి అన్ని ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమి ఏర్పాటుకు సంబంధించి కాంగ్రెస్ నేతలతో పాటు ఇతర విపక్ష నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీయేతర పార్టీలను ఏకంచేసేందుకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెల ముంబయిలో పర్యటించిన నితీష్.. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన(ఉద్ధవ్ వర్గం) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలను కలిశారు. అలాగే కొల్‌కతాలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, లక్నోలో అఖిలేష్ యాదవ్‌లను నితీష్ కుమార్ కలిశారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమిపై వారితో చర్చించి.. పాట్నాలో నిర్వహించే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. అటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్



గాంధీతోనూ సమావేశమై ప్రతిపక్ష కూటమి ఏర్పాటుపై చర్చించారు. నితీష్ కుమార్ వెంట ఆర్జేడీ నేత, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి ప్రసాద్ యాదవ్ కూడా ప్రతిపక్ష నేతలను కలిశారు. ఐక్య విపక్ష కూటమి ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడనుంది. పాట్నాలో నితీష్ నిర్వహించనున్న ప్రతిపక్ష పార్టీల ఐక్యతా సమావేశానికి ముహూర్తం ఖరారయ్యింది. జూన్ 23న నీతీష్ కుమార్ నిర్వహించనున్న ఈ సమావేశానికి.. వీలయినంత ఎక్కువ పార్టీలను ప్రతిపక్ష కూటమి కిందకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది. ముందుగా జూన్ 12న ఈ సమావేశాన్ని పాట్నాలో నిర్వహించాలని జేడీయు, ఆర్జేడీ నేతలు భావించారు. అయితే తమను సంప్రదించకుండానే తేదీని ఖరారు చేయడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తంచేయడంతో ఈ సమావేశాన్ని వాయిదావేశారు. ఈ సమావేశాన్ని జూన్ 23న నిర్వహించాలని నిర్ణయించినట్లు పాట్నాలో తేజస్వి యాదవ్ వెల్లడించారు. ఈ సమావేశంలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, శివసేన (యుబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, వామపక్ష సీనియర్ నేతలు డీ రాజా, సీతారాం ఏచూరీ, దీపన్‌కర్ భట్టాచార్య తదితరులు కూడా పాల్గొంటారని తేజస్వి యాదవ్ తెలిపారు. బీహార్‌లో బీజేపీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి మహాకూటమి ఏర్పాటు చేయడంలో తన తండ్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, సీఎం నితీశ్ కుమార్ విజయం సాధించారని తేజస్వి యాదవ్ కొనియాడారు. ఇదే తరహాలో జాతీయ స్థాయిలోనూ బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఇప్పుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ పాతరవేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే విపక్షాలను ఏకం చేస్తున్నట్లు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చే అంశంపై విపక్ష నేతలు చర్చించనున్నారు. బీజేపీ వ్యతిరేక ఓటు విపక్షాల మధ్య చీలిపోతే బీజేపీ గెలిచే అవకాశం ఉంటుంది.. అందుకే కనీసం 450 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీని ఢీకొనే ప్రతిపక్ష అభ్యర్థి ఒక్కరు మాత్రమే బరిలో నిలిచేలా చూడాలని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ విజయావకాశాలను అడ్డుకోవచ్చని భావిస్తున్నారు. పాట్నాలో ఈ అంశంపై ప్రతిపక్ష నేతలు ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఈ ప్రతిపాదన మేరకు కాంగ్రెస్ ? బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉండే రాష్ట్రాల్లో ఇతర విపక్ష అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీపై కాంగ్రెస్ పోటీ చేయకూడదు. దీంతో అక్కడ బీజేపీ-ప్రాంతీయ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంటుంది. అయితే కేరళా తదితర కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలే ప్రధాన రాజకీయ ప్రత్యర్థులుగా ఉంటే అక్కడ ఈ అవగాహన సాధ్యంకాకపోవచ్చని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీతో వివిధ ప్రతిపక్షాలకు ఏకీభావం కుదిరే అవకాశాలు బహు తక్కువ. కొన్ని రాష్ట్రాల్లో అది సాటి ప్రతిపక్షాలను ఎదుర్కోవలసి వుంటుంది. కాంగ్రెస్ లేకుండా మిగతా ప్రతిపక్షాలన్నీ ఒక్క త్రాటి మీదికి వస్తే ఎలా వుంటుందనే అంశం మీద కూడా చర్చ చాలానే జరిగింది. అది ఆశించిన ప్రయోజనం కలిగించబోదనే భయాలున్నాయి. ఎందుకంటే కాంగ్రెస్ అధికారంలో వున్నా లేకపోయినా ఎక్కువ రాష్ట్రాల్లో ఉనికిని కలిగి వుంది. గతంలో మాదిరిగా ఈసారి కూడా ఒంటరిగానే బిజెపితో పోరాడి కేంద్రంలో మళ్ళీ ఏకైక అధికార పక్షంగా చక్రం తిప్పుదామనే కోరిక దానిలో లేకపోలేదు. మొన్నటి కర్ణాటక విజయం తర్వాత అది ఇంకా పెరగి వుండవచ్చు. కాని మతతత్వ బలంతో ఉత్తరాదిలో బాగా వేళ్ళూనుకొన్న బిజెపిని కాంగ్రెస్ ఒంటరిగా ఓడించడం తేలిక కాదు. అందుచేత ఐక్య ప్రతిపక్షంతో కలిసి అడుగులు వేయక తప్పని పరిస్థితిలో అది వుంది. చివరికి బిజెపి వ్యతిరేక ప్రతిపక్ష కూటమి ఏ రూపు తీసుకొంటుందో ఇప్పటికైతే ఊహకు అతీతమైన విషయమే. కాని భారతీయ జనతా పార్టీ సెక్యులర్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విలువలను బలి తీసుకొంటున్న తీరును గమనిస్తే దానిని మట్టి కరిపించే దిశగా ప్రతిపక్షాల మధ్య ఏ మేరకు అవగాహన కుదిరినా అది హర్షించదగినదే అనిపించడం ఆక్షేపించదగినది కాదు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు షాక్



న్యూఢిల్లీ, జూన్ 9, :లైంగిక ఆరోపణల్లో చిక్కుకున్న బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఆ విషయంలో మరో షాక్ తగిలింది. బాధితురాలు అయిన శేజల్ ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) కు ఫిర్యాదు చేయడంతో తాజాగా వారు స్పందించారు. ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయించాలని జాతీయ మహిళా కమిషన్ అధికారులు తెలంగాణ డీజీపీకి లేఖ రాశారు. శేజల్ ఫిర్యాదుపై విచారణ జరపాలని ఆదేశించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేఖలో ఆదేశించింది. మరో 15 రోజుల్లో దీనిపై అప్‌డేట్ ఇవ్వాలని కమిషన్ లేఖలో స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా దుర్గం చిన్నయ్యపై శేజల్ లైంగిక ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. న్యాయం కోసం ఆమె జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించింది. ఎప్పటి నుంచో వారికి ఫిర్యాదు చేయాలని ప్రయత్నిస్తున్నప్పటికీ నిన్న ఉదయం 11:30 హాజరు కావాలని జాతీయ మహిళా కమిషన్ శేజల్ కు సూచించింది. అయితే, అరిజిన్ డెయిరీ సీఈవో అయిన శేజల్ మరో సెల్ఫీ వీడియో విడుదల చేసింది. బిజినెస్ మీటింగ్ పేరుతో పిలిచి ఎమ్మెల్యే మందు పార్టీ ఏర్పాటు చేశారని శేజల్ ఆరోపించింది. ఎమ్మెల్యే క్వార్టర్స్ రూమ్ నెంబర్ 404లో మందు సిట్టింగ్ కూడా ఏర్పాటు చేశారని ఆరోపణలు చేసింది. తన దగ్గర ఉన్న ఆధారాలను పోలీసులు డిలీట్ చేశారని వారిపైన కూడా సంచలన ఆరోపణలు చేసింది. తన దగ్గర ఇంకా ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే అనుచరులు మాత్రం ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని వాపోయింది. పనులు చేయించుకోవాలంటే తన వద్దకు అమ్మాయిలను పంపాలని ఎమ్మె?ల్యే అన్నారని, తాను అందుకు నిరాకరించడంతో తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎంతపోరాటం చేసిన న్యాయం జరగకపోవడంతోనే ఆత్మహత్యయత్నం చేశానని, ఢిల్లీలో కూడా తమకు న్యాయం జరగకుండా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అడ్డుకుంటున్నారని ఆరోపించింది. న్యాయం జరిగేంతవరకు ఢిల్లీని వదిలేదిలేదని ఆమె తేల్చి చెప్పింది. శేజల్ ఇటీవల ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద విషం తాగిన సంగతి తెలిసిందే. వెంటనే ఆమెను ఎయిమ్స్ కు తరలించి చికిత్స అందించారు.

# అర్థం కానీ సీబీఐ..

హైదరాబాద్, జూన్ 9, :వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ తొలి సారిగా నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో ఆయన ను ఎ8 గా చేర్చింది. భాస్కరరెడ్డి బెయిలు పిటిషన్ పై గురువారం (జూన్8) సీబీఐ కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో సీబీఐ అవినాష్ ను నిందితుడిగా, ఎ8గా పేర్కొంది. అదే సమయంలో అవినాన్ విషయంలో మరో బ్రహ్మాండమైన ట్విస్ట్ వెలుగులోనికి వచ్చింది. సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడం, బెయిలుపై విడుదల చేయడం అన్నీ జరిగిపోయాయని బయటకు వచ్చింది. అయితే ఈ విషయాన్ని అటు అవినాష్ రెడ్డి.. ఇటు సీబీఐ కూడా అత్యంత గోప్యంగా ఉంచారు. తెలంగాణ హైకోర్టులో అవినాష్ కు ముందస్తు బెయిలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ బెయిలు సందర్భంగానే కోర్టు సీబీఐ అవినాష్ ను అరెస్టు చేసి విచారించాలనుకుంటే అరెస్టు చేసి వెంటనే ఐదు లక్షల పూచీకత్తుతో విడుదల చేయాలన్న షరతు విధించిన సంగతి విదితమే. ఆ ప్రకారమే కోర్టు ఆదేశాల మేరకు విచారణకు హాజరైన అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి వెంటనే ఐదు లక్షల పూచికత్తు తీసుకుని విడుదల చేసింది. ఇదేంటి కోర్టుకు ఇవ్వాల్సిన పూచీకత్తును అవినాష్ సీబీఐకి ఇవ్వడమేంటి? సీబీఐ వాటిని అంగీకరించి విడుదల చేయడమేమిటి? అన్న అనుమానాలు వస్తే అది అమాయకత్వమే. ఎందుకంటే సీబీఐ అవినాష్ విషయంలో గతంలో ఎన్నడూ ఎవరి విషయంలోనూ చూపనంత ఉదారత చూపుతోంది. ఒక వైపు కోర్టుల్లో అవినాష్ వివేకా హత్య కేసులో కీలకంగా వ్యవహరించాడని పేర్కొంటూనే.. అరెస్టు విషయంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడంలేదు. అవినాష్ అరెస్టు బెయిలుపై విడుదల వ్యవహారం ఎంత రహస్యంగా ఉంచారంటే.. ఈ కేసులో సీబీఐ కంటే చురుకుగా, చొరవగా తండ్రి హంతకులకు శిక్ష పడాలంటూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూ.. కేసు ఇంత వరకూ రావడానికి కారణమైన వివేకా కుమార్తె సునీతకు కూడా తెలియ లేదు. అందుకే ఆమె అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించారు. ఇప్పుడు అవినాష్ ను సీబీఐ అల్ రెడీ అరెస్టు చేసి బెయిపుపై విడుదల చేసిన నేపథ్యంలో సుప్రీం కోర్టులో ముందస్తు బెయిలుపై కాకుండా బెయిలును రద్దు చేయాలన్న అంశంపై విచారణ జరుగుతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు అవినాష్ ను ఉపయోగం లేని అరెస్టు చేసి బెయిలిచ్చి విడుదల చేసిన సీబీఐ, ఇదే వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కరరెడ్డి దాఖలు చేసుకున్న బెయిలు పిటిషన్ ను సీబీఐ కోర్టులో గట్టిగా వ్యతిరేకించింది. ఆ సందర్భంగా కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో అవినాష్ రెడ్డిని ఎ8గా పేర్కొంది. మరో సారి ఏపీ సీఎం జగన్ పేరునూ ప్రస్తావించింది. తొలి సారిగా అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చింది. హత్యకు కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో తండ్రీ కొడుకులు భాస్కరరెడ్డి, అవినాష్ రెడ్డీ చాలా కీలకంగా వ్యవహరించారని, కేసు వద్దని.. వివేకా మృతదేహానికి పోస్టుమార్టం అవసరంలేదనీ సీఐ శంకరయ్యకు అవినాష్ గట్టిగా చెప్పారని సీబీఐ ఆ అఫిడవిట్ లో పేర్కొంది. సీబీఐకి ఏం చెప్పొదని దస్తగిరిని బెదరించడంలోనూ, ప్రలోభపెట్టడం లోనూ అవినాష్ పాత్రే కీలకమని స్పష్టం చేసింది. వివేకా హత్య కేసులో భారీ కుట్రపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్న సీబీఐ భాస్కర్ రెడ్డికి బెయిలు ఇవ్వొద్దంటూ సీబీఐ కోర్టులో గట్టిగా వాదించింది.


# ఆదానీ ఈజ్ బ్యాక్



ముంబై, జూన్ 9,: అదానీ గ్రూప్ ఓనర్ గౌతమ్ అదానీ మళ్లీ హైజంప్ చేసి, ఆసియాలోనే రెండో అత్యంత సంపన్నుడిగా నిలిచారు. గౌతమ్ అదానీ ఒక్కరోజులోనే రికార్డు సాధించారు. గత 24 గంటల్లో ఆయన సంపద 52.5 మిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ ప్రస్తుతం 18వ ర్యాంక్‌లో ఉన్నారు. తాజా జంప్ తర్వాత, చైనా బిలియనీర్ జాంగ్ షాన్‌షాన్ కంటే ఒక మెట్టు పైకి చేరారు. ధనవంతుల జాబితాలో, చైనా కంట్రీ బిలియనీర్ ఇప్పుడు 19వ స్థానంలో ఉన్నారు, ఆయన మొత్తం ఆస్తుల విలువ 61.9 బిలియన్ డాలర్లు. ఝూంగ్ షాన్‌షాన్ చాలా కాలం పాటు ఆసియాలో రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగారు. గౌతమ్ అదానీ ఫామ్‌లోకి వచ్చాక ఆయన వెనక్కు తగ్గారు. అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ బ్లాస్లింగ్ రిపోర్ట్ ధాటికి అదానీ సంపద మేడ కుప్పకూలడంతో, ఝూంగ్ షన్షాన్ మళ్లీ సెకండ్ ప్లేస్‌లోకి అడుగు పెట్టారు. ఇప్పుడు, అదానీ గ్రూప్ కంపెనీలు పుంజుకుని, అదానీ ఆస్తులు పెరగడంతో మళ్లీ చైనీస్ బిలియనీర్ ఎదురుదెబ్బ తిన్నారు, వెనక్కు వెళ్లిపోయారు. భారతదేశం, ఆసియాలో రెండో అత్యంత సంపన్న వ్యక్తి అయిన గౌతమ్ అదానీ తన కంపెనీల షేర్లు భారీగా పెరగడంతో ఒక్క రోజే 52.5 మిలియన్ డాలర్లు సంపాదించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం, ఇప్పుడు గౌతమ్ అదానీ ఆస్తుల విలువ 62.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే, ఈ ఏడాది గౌతమ్ అదానీ ఆస్తిలో 58.2 బిలియన్ డాలర్లు కరిగిపోయింది. రిలయన్స్ గ్రూప్ అధిపతి ముకేష్ అంబానీ, ఇప్పటికీ ఆసియాలోనే అత్యంత సంపన్నుడి సింహాసనంపై ఉన్నారు. చాలా కాలంగా ఆయన అదే పొజిషన్‌లో కొనసాగుతున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం, ముకేష్ అంబానీ నికర విలువ 85.9 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీకి బుధవారం నాడు 71.1 మిలియన్ డాలర్ల లాభం వచ్చింది. ఈ ఏడాది స్టాక్ మార్కెట్ ఒడిదొడుకుల వల్ల ముఖేష్ అంబానీకి 1.23 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఈ ఏడాది జనవరి 24న, గౌతమ్ అదానీ కంపెనీపై అమెరికన్ షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఒక నివేదిక విడుదల చేసింది. అందులో అదానీ గ్రూప్‌పై చాలా తీవ్రమైన ఆరోపణలు చేసింది. అప్పటి నుంచి గౌతమ్ అదానీ కంపెనీ షేర్లు భారీగా పతనమై, మార్కెట్ విలువ క్షీణించింది. దీంతో పాటు, గౌతమ్ అదానీ నికర విలువ కూడా కుప్పకూలింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ రావడానికి ముందు ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న అదానీ, అక్కడి నుంచి ఒక్క నెల రోజుల్లోనే 36 వ స్థానానికి పడిపోయారు. ఆ తర్వాత అదానీ గ్రూప్ చాలా వరకు కోలుకుంది.

# మార్కెట్ ను ముంచెత్తుతున్న నకిలీ విత్తనాలు

వరంగల్, జూన్ 9, :అన్నదాతలు బీ అలర్ట్.. వ్యవసాయ సీజన్ మొదలవుతుందంటే చాలు.. నకిలీ విత్తన మాఫియాలు రెడీ ఐపోతాయి. పనికిమాలిన విత్తనాలను తక్కువ ధరకు కట్టబెట్టి రైతుల్ని నిండా ముంచే ముఠాలు దూకుడు పెంచేస్తాయి. ఇటువంటి నకిలీగాళ్ల భారీ సిండికేట్ ఆట కట్టించారు వరంగల్ పోలీసులు. ఇక్కడ తీగ లాగితే నాలుగు రాష్ట్రాల్లో డొంక కదిలింది. వరంగల్‌లో భారీ స్థాయిలో నడుస్తున్న నకిలీ విత్తనాల రాకెట్ బైటపడింది. వరంగల్ పోలీసులు- వ్యవసాయ శాఖ అధికారులు-టాస్క్‌ఫోర్స్ కలిసి చేసిన ఈ జాయింట్ ఆపరేషన్లో ఏకంగా 2కోట్ల 11 లక్షల రూపాయల విలువైన నకిలీ పత్తి విత్తనాలు దొరికాయి. ప్రధాన నిందితుడు పాండుతో పాటు 15 మంది వ్యాపారులు, తయారీదారుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. గుజరాత్‌కు చెందిన ఒక లైసెన్స్‌డ్ కంపెనీ పేరు మీద కర్ణాటకలో నకిలీ విత్తనాలు తయారు చేస్తున్న ముఠా ఇది. వీళ్లకు కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్.. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో నెట్‌వర్క్ ఉంది. రకరకాల డిస్ట్రిబ్యూషన్ కంపెనీల పేరు మీద, బ్రాండెడ్ కంపెనీల లోగోలతో దర్జాగా విక్రయాలు జరుగుతున్నాయి. వరంగల్‌లో దొరికిన 30 కిలోల లూజ్ సీడ్స్ ఆధారంగా ఈ భారీ రాకెట్ గుట్టు రట్టయింది. రుషి సీడ్స్, శ్రీ గణేష్ సీడ్స్ పేర్లతో వచ్చేవన్నీ నకిలీ పత్తి విత్తనాలని, వీటిని కొనవద్దని రైతుల్ని అలర్ట్ చేస్తున్నారు పోలీసులు. ప్రభుత్వం కూడా ఈ నకిలీ విత్తనాల తయారీల్ని తీవ్రంగా పరిగణిస్తోంది. సీఎం ఆదేశాల మేరకు విత్తన మాఫియా ముఠాలపై పీడీ యాక్ట్ కింద కేసులు



నమోదవుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అన్నదాతలు నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రైల్వేకు భారీ ఆదాయం

ముంబై, జూన్ 9, :ఒడిశాలోని బాలాసోర్ గాయాల మధ్య, భారతీయ రైల్వేలకు గొప్ప వార్త వచ్చింది. దీంతో రైల్వే శాఖకు కొంత ఊరట లభించింది. ఎందుకంటే కోరమాండల్ రైలు ప్రమాదంలో రైల్వే చాలా నష్టపోయింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఇదిలా ఉంటే రైల్వేశాఖ నివేదిక ఒకటి బయటకు వచ్చింది. మే 2023లోనే ఒక నెలలో సరకు రవాణా ద్వారా రైల్వే రూ. 14642 కోట్లు ఆర్జించింది. సరకు రవాణా ఆదాయంలో (రూ. 14,084 కోట్లు) గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 4శాతం ఎక్కువ. రైల్వేలు మే 2023లో 134 ఎంటి సరుకు రవాణాను సాధించింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో 131 ఎంటి కంటే 2శాతం ఎక్కువ. గత సంవత్సరం 253.48 ఎంటిలు సరుకులోడింగ్ కాగా ఏప్రిల్-మే 2023 సరుకు రవాణా లోడింగ్ 260.28 ఎంటి, ఇది గత సంవత్సరం లోడింగ్ కంటే దాదాపు 3శాతం ఎక్కువ. దీంతో రైల్వేలు రూ. 28512.46 కోట్లు ఆర్జించాయి. అంతకు ముందు సంవత్సరం రూ. 27066.42 కోట్లతో పోలిస్తే ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 5శాతం ఎక్కువ. మే 2023లో, భారతీయ రైల్వే 65.89 ఎంటి బొగ్గు, 15.23 ఎంటి ఇనుప ఖనిజం, 13.20 ఎంటి సిమెంట్, 10.96 ఎంటి మిగిలిన ఇతర వస్తువులు, 6.79 ఎంటి కంటైనర్లు, 4.89 ఎంటి ఎరువులు, 4.85 ఎంటి ఆహార ధాన్యాలను రవాణా చేసింది. భారతదేశంలోని మినరల్ ఆయిల్‌లో 4.23 ఎంటి సరుకు రవాణా అయింది. "హంగ్రీ ఫర్ కార్గో" అనే మంత్రాన్ని అనుసరించి, భారతీయ రైల్వేలు వ్యాపారాన్ని సులభతరం చేయడంతోపాటు పోటీ ధరలకు సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి నిరంతర ప్రయత్నాలు చేసింది. ఏంజెల్ పాలసీ మేకింగ్ మద్దతుతో కస్టమర్ బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ల పని ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించడంలో రైల్వేలకు సహాయపడింది.





## రణబీర్ కపూర్ "యానిమల్" వాయిదా పడనుందా?




టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన బాలీవుడ్ మూవీ యానిమల్ ఆగస్ట్ 11, 2023 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే, సన్నీ డియోల్ మరియు అమీషా పటేల్ నటించిన గదర్ 2: ది కథా కంటిన్యూస్ తో క్లాష్ జరగకుండా ఉండటానికి సినిమా వాయిదా వేసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో పుకార్లు వ్యాపించాయి. టీ – సిరీస్ యానిమల్ చిత్రం విడుదలను వాయిదా వేయాలని ఆలోచిస్తున్నట్లు ఈ నివేదికలు సూచిస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, అనిల్ కపూర్, బాబీ డియోల్ మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. దీనిని టి సిరీస్ మరియు భద్రకాళి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి. తెలుగుతో సహా ప్రధాన భారతీయ భాషలలో విడుదల చేయనున్నారు మేకర్స్.

## ఎన్టీఆర్ "దేవర" పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తో భారీ పాన్ ఇండియా సినిమా "దేవర" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి సెన్సేషనల్ రెస్పాన్స్ కూడా రాగ మేకర్స్ అయితే పర్ఫెక్ట్ ప్లానింగ్ తో సినిమా షూట్ ని శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా షూట్ పై లేటెస్ట్ అప్డేట్ అయితే తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ భారీ షెడ్యూల్ అయితే ఇప్పుడు స్టార్ట్ అయ్యిందట. ఇక ఈ షెడ్యూల్ యాక్షన్ షెడ్యూల్ కాగా ఇందులో ఎన్టీఆర్ సహా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై అయితే కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికీ ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్ లను హాలీవుడ్ లెవెల్లో తెరకెక్కిస్తున్నట్టుగా మేకర్స్ తెలిపారు. ఇప్పుడు అలాగే ఓ స్టన్నింగ్ సీక్వెన్స్ ని అయితే డిజైన్ చేశారట. ఇక ఈ చిత్రానికి అయితే అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ వారు భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

## కాబోయే మెగా కోడలు లావణ్య త్రిపాఠి బ్యాక్ గ్రౌండ్!



మెగా వారసుడు వరుణ్ తేజ్– నటి లావణ్య త్రిపాఠి వివాహ బంధంతో ఒకటి కాబోతున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్ల ప్రేమకు పెళ్లితో ఫుల్ స్టాప్ పెడుతున్నారు. ఇరు కుటుంబాలు మద్దతు తెలపడంతోనే వివాహానికి సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో వివాహ తేదీ కూడా బయటకు రాబోతుంది. అంగరంగ వైభంగా మెగా వారసుడి వివాహం జరగనుంది. వరుణ్ – లావణ్య తో ప్రేమలో పడ్డాడు అన్న విషయం ఈ మధ్యనే వెలుగులోకి వచ్చింది. గతంలో ఇద్దరు కలిసి 'మిస్టర్'..'అంతరిక్షం' సినిమాల్లో నటించారు. అప్పుడే స్నేహం మొదలైంది. అది కాస్త ప్రేమగా మారి పెళ్లి వరకూ దారి తీసింది. మరి మెగా వారసుడికి కాబోతున్న వధువు బ్యాక్ గ్రౌండ్ ఏంటి? తల్లిదండ్రులు ఏం చేస్తారు. తోబుట్టువులు ఎంతమంది? లావణ్య బర్త్ ప్లేస్ ఎక్కడ? వంటి వివరాల్లోకి వెళ్తే..లావణ్య త్రిపాఠి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో జన్మించింది. ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో పెరిగింది. ఆమె తండ్రి హైకోర్టు న్యాయవాది. తల్లి ఉపాధ్యాయినిగా పదవీ విరమణ చేసింది. ఆమెకు ఒక చెల్లెలు. ఒక తమ్ముడు ఉన్నారు. మార్షల్స్ స్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత ఆమె ముంబైకి వెళ్ళి రిషి దయారాం నేషనల్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో పట్టా పుచ్చుకుంది. ఆమెకు చిన్నప్పటి నుంచీ గ్లామర్ పరిశ్రమలో ప్రవేశించాలని ఉండేది. కానీ తండ్రి కోరిక మేరకు చదువు పూర్తి చేసి తరువాత మోడలింగ్ లో టీవీ కార్యక్రమాల్లోకి ప్రవేశించింది. 2006 లో ఆమె మిస్ ఉత్తరాఖండ్ కిరీటం గెలుచుకుంది. ఆ తర్వాత కొన్నాళ్ల పాటు చదువుకొన సాగించింది. 2012లో 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా మంచి విజయంతో ఆమెకి నటిగా మంచి పేరొచ్చింది.

'భలే భలే మగాడివోయ్'..'సొగ్గాడే చిన్ని నాయనా'.. 'శ్రీరస్తు శుభమస్తు' లాంటి విజయాలు అందుకుంది. ఇవిగాక చాలా సినిమాలు చేసింది. కానీ అవేవి పెద్దగా హిట్ అవ్వలేదు. కొన్ని లేడీ ఓరియేంటెడ్ ప్రయత్నాలు చేసింది. అవి ఆశించిన ఫలితాలివ్వలేదు. కెరీర్ ప్రారంభమై దశాబ్దం దాటినా లావణ్య స్టార్ హీరోయిన్ల లీగ్లో మాత్రం చేరలేకపోయింది. అవకాశాలైతే వచ్చాయి గానీ స్టార్ హీరోయిన్ల సరసన మాత్రం స్థానం దక్కలేదు.

## సినిమాని ఆదరించాలంటే కంటెంట్ ఉండాలి కదా..!



సినిమా కంటెంట్ బాగుండాలి కానీ ఆదరించడంలో దక్షిణాది ప్రేక్షకులు ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. సినిమా నచ్చితే చూస్తారు. నచ్చకుంటే విమర్శిస్తారు. అది మన హీరో అయినా పక్క ఇండస్ట్రీ హీరో అయినా సరే. మన భాష కాదు అని ఏనాడూ పక్కన పెట్టం. ఇలాంటివి ఎక్కువగా ఉత్తరాది ప్రేక్షకులే చేస్తారు. దక్షిణాది సినిమాలను వారు చాలా సందర్భాల్లో తక్కువ చేశారు. అలాంటిది బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ తాజాగా చేసిన కామెంట్స్ మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్నారు. ఇటీవల ప్రసారమైన 'ఫార్జీ' వెబ్ సిరీస్తో మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం బ్లడ్ డాడీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యారు. ఈ మూవీ రిలీజ్ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చేసిన స్టేట్మెంట్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తమ బాలీవుడ్ ప్రేక్షకులు అన్ని భాషల చిత్రాలను ఆదర్శిస్తున్నారని ఆయన అన్నారు. హిందీ ప్రేక్షకులు మీ చిత్రాలను ఆదరించినట్లే తెలుగు తమిళం కన్నడ మలయాళ ప్రేక్షకులు కూడా హిందీ సినిమాలను ఆదరించాలని ఆయన కోరడం గమనార్హం. అప్పుడే భారతీయ సినిమా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొనడం గమనార్హం. అంతేకాకుండా ప్రేక్షకులు సినిమా విషయంలో చాలా ఓపెన్ గా ఉ:డాలని అన్ని వర్గాల అన్ని భాషల సినిమాలను ఆదర్శించాలని అన్నారు. ఆయన చెప్పిన మాటలు బాగున్నాయి. అందరూ అన్ని వర్గాల సినిమాలను ఆదరించాలి. కానీ దక్షిణాది ప్రేక్షకులు హిందీ సినిమాలను ఆదరించడం లేదు అనడం మాత్రం కరెక్ట్ కాదు. దక్షిణాది ప్రేక్షకులు బాలీవుడ్ చిత్రాలను ఆదరించకపోతే షోలే దిల్వాలే దుల్హానియా లే జాయేంగే 3 ఇడియట్స్ వంటి బ్లాక్బస్టర్లు వచ్చేవా? అంతెందుకు మొన్నటికి మొన్న విడుదలైన పఠాన్ అన్ని కోట్లు రాబట్టగలిగేదా అనే ప్రశ్నలు వినపడుతున్నాయి. అంతెందుకు షాహిద్ కపూర్ కబీర్ సింగ్ సినిమా తెలుగు సినిమాకి రీమేక్ అయినప్పటికీ దక్షిణాదిన కూడా బాగానే క్లిక్ అయ్యింది. భాషతో సంబంధం లేకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలన్నింటినీ ప్రేక్షకులు ఆదర్శిస్తున్నారు.

సరిగా లేని సినిమాలను మాత్రం ఎవరూ చూడటానికి ఇష్టపడటం లేదు. నిజంగా బాలీవుడ్ సినిమాలో కంటెంట్ ఉంటే స్పెషల్ గా చూడమని చెప్పాల్సిన అవసరం లేదనే కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఆది పురుష్ టీం భలే అమ్మేస్తోందే!




ప్రభాస్ హీరోగా... కృతి సనన్ హీరోయిన్ గా తానాజీ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో ఆది పురుష్ అనే సినిమా తెరకెక్కిన సంగతి తెలిసిందే. గతంలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ ఎట్టకేలకు ఈనెల 16వ తేదీన విడుదల అయ్యేందుకు సిద్ధమవుతోంది. తెలుగు సహా తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాని మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా.... ఈ సినిమాపై పాజిటివిటి క్రియేట్ చేసేందుకు... మరో ప్లానింగ్ వేశారని బాలీవుడ్ వర్గాల్లో చర్చ వినిపిస్తోంది. ఎందుకంటే కార్తికేయ టు కాశ్మీర్ ఫైల్స్ వంటి సినిమాలతో పాన్ ఇండియా లెవెల్లో సినిమాలు నిర్మిస్తున్న అభిషేక అగర్వాల్ ఇప్పటికే అనాధలు స్కూల్ పిల్లల కోసం పదివేల ఆదిపురుష్ సినిమా టికెట్లను ఇస్తామని ప్రకటించాడుఇప్పుడు ఆసక్తికరంగా బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ తాను కూడా పదివేల టికెట్లను అనాధ పిల్లల కోసం స్పాన్సర్ చేయడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. ఆయన మాత్రమే కాదు టాలీవుడ్ యంగ్ హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సైతం పదివేల టికెట్లను స్పాన్సర్ చేసేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రానికి నిర్మాత భూషణ్ కుమార్. ఆది పురుష్ నిర్మాతల్లో భూషణ్ కుమార్ ఒకరు. ఈ 10000 15000 టిక్కెట్లను టీ–సిరీస్కు చెందిన భూషణ్ కుమార్ తమ స్నేహితులు నటీనటుల పేర్లతో కొంటున్నారని తెలుస్తుంది. ఈ 10000 టిక్కెట్లను భూషణ్ కుమార్ స్వయంగా కొంటారని వాటిని రణబీర్ కొనుగోలు చేసినట్లుగా ప్రచారం చేసి పిల్లలకు పంచుతున్నాడని ఆరోపణలు వినిపస్తున్నాయి. మరి ఆదిపురుష బాక్సాఫీస్ వద్ద బ్లాక్బస్టర్గా నిలవడానికి ఈ దాతృత్వ హావభావాలు సహాయపడతాయో లేదో వేచి చూడాలి. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ జూన్ 16న థియేటర్లలో విడుదలవుతుండగా... రాముడిగా ప్రభాస్ సీతగా కృతి సనన్ నటించింది. రావణుడు గా సైఫ్ అలీ ఖాన్ నటించాడు. మొత్తం మీద ఆది పురుష సినిమా కొత్త రికార్డులు సెట్ చేయడానికి రంగం సిద్ధమైనట్లుగానే కనిపిస్తోంది.

## ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "కస్టడీ".!




అక్కినేని యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతి సనన్ హీరోయిన్ గా దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం "కస్టడీ". తెలుగు సహా తమిళ్ లో కూడా ఏకకాలంలో తెరకెక్కి రిలీజ్ అయ్యిన ఈ చిత్రం అయితే రెండు భాషల్లో కూడా పెద్దగా హిట్ అవ్వలేదు. ఇక దీనితో ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురు చూసిన ఆడియెన్స్ కి అయితే ఫైనల్ గా ఆ బిగ్ డే వచ్చేసింది. ఈ చిత్రం ఈరోజు నుంచి అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి అవుతుంది. ఒరిజినల్ తెలుగు. తమిళ్ సహా మలయాళ కన్నడ భాషల్లో డబ్ అయ్యి అయితే మొత్తం నాలుగు భాషల్లో ఈ చిత్రం ఇపుడు అందుబాటులోకి వచ్చేసింది. ఇక ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా అరవింద స్వామి, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989